
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 01, జనవరి 2025 | 16 పేజీలు



## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

16 లో..



# సరికొత్త.. ఆశలతో..

2025

- అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు
- పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పిన జనం
- కేకులు, స్వీట్లకు భలే గిరాకీ
- ఇంటి ముంగిట రంగవల్లులు దిద్దిన మహిళలు
- ఆనందోత్సవాలతో హ్యాపి న్యూయర్ వేడుకలు

2 లో..

కొత్త సంవత్సరంతో కొత్త అనుభూతుల్ని ఆనందాన్ని పొందేందుకు మీఠాయిలు పంచుకోవాలని పెద్ద ఎత్తున స్వీట్స్ కొనుగోలు చేశారు. మిత్రులు, కుటుంబ సభ్యులు కేకులు కట్ చేసేందుకు సిద్దం కాగా స్వీట్స్ బేకరి షాపులకు గిరాకీ పెరిగింది. పాత సంవత్సరం ముగింపు వేడుకల సందడితో జనం తలమునకలయ్యారు. కొత్త సంవత్సరం రాక కోసం ఎదురుచూస్తూ విందు, వినోదాల్లో పాలుపంచుకున్నారు. క్రైస్తవ సోదరులు నగరంలోని చర్చీలలో ప్రార్ధనలు నిర్వహించి కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. బోకేలతో శుభాకాంక్షలు తెలుపుటకు జనం పూల దుకాణాల చుట్టు చేరారు. అదే తరహాలో మద్యం, మాంసం,చికెన్ షాపులకు గిరాకి పెరిగింది. నగరంలోని ప్రధాన హోటల్లు ధమ్ బిర్యాని విక్రయించేందుకు ప్రత్యేక స్టాల్‌లను ఏర్పాట్లు చేశారు. నగరంలోని వీధులన్నీ వీనుల విందుగా సందడి చేశాయి.స్వీట్ దుకాణలు కిక్కిరిసిపోయ్యాయి. సంబరాల వేడుకల్లో యువతరం జోరు కేరింతలు కొట్టింది. ఆనందోత్సవాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. పాత సంవత్సరం అర్ధరాత్రి విడిపోయి కొత్త సంవత్సరం అడుగిడి సమయంలో బాణసంచాలు పేల్చారు.

జీవిత పాఠాలు నేర్పిన ఓ ప్రియ సంవత్సరమా?.. పాతదానివై పోతున్నావా? ..ఓ ..అర్ధరాత్రి మాకు పరిచయం అయ్యావు... 365రోజులు ప్రేమను పంచావు. మళ్ళీ ఇప్పుడు అర్ధరాత్రి సెలవు చెప్పి ఇంకో కొత్త సంవత్సరపు మొదటి పేజిని అప్పగించి వెళ్ళి పోతున్నావు. అంటూ గత ఏడాది మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ డిసెంబర్31 కి సంబురాలతో ఉరకలెత్తె ఉత్సహంతో గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి అదే తీరున స్వాగతం పలికారు. ముగింపు వేడుకల సందర్భంగా నగరంలోని స్వీట్స్ దుకాణాలు జనంతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరాన్ని సాదరంగా స్వాగతం పలికేందుకు మహిళలు తమ ఇంటి ముంగిట రంగవల్లులు అద్దేందుకు రకరకాల రంగులను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. సాయంత్రం వేళ నగరంలోని వీధుల్లో, దుకాణాలలో జనం సందడి కనిపించింది.

ప్రభాతవార్త, నల్లగొండ ప్రతినిధి

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4,206 అంగన్వాడి కేంద్రాలు
- కూరగాయల సాగుపై అవగాహన కల్పించిన అధికారులు
- మొదటగా సొంత భవనాలు ఉన్న కేంద్రాల్లో కూరగాయల సాగు





2 లో..

## అంగన్‌వాడి కేంద్రాల్లో.. కూరగాయల సాగు

### సన్నాహాలు చేస్తున్న అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వము దృష్టి సారించింది. ఇప్పటికే పౌష్టికాహారాన్ని అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరో అడుగు ముందుకేసి ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టింది. అంగన్వాడి కేంద్రాల్లో కూరగాయల సాగు చేసేందుకు ప్రభుత్వము, అధికారులు నిర్ణయించి అందుకు అనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు సత్ఫలితాలను ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రభుత్వము ఈ కేంద్రాలను మరింత బలోపేతం చేసేలా చిన్నారుల సంఖ్య పెంచేందుకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు

2 లో..



## దూకుడు పెంచిన.. కలెక్టర్

- నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై సస్పెన్షన్‌లు వేటు
- పలువురికి షోకాజ్ నోటీసులు
- పాలనపై పట్టు సాధిస్తున్న పాలన అధికారి
- తనదైన శైలీలో ముద్ర వేసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు
- పరిసమస్య పరిష్కారానికి పెద్దపీట
- ఎగనామ ఉద్యోగుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు
- దుమ్ము దులుపుతున్న ఫైళ్ళు

భువనగిరి, ప్రభాతవార్త :

పరిపాలన వ్యవస్థలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు దూకుడు పెంచారు. రోజుల తరబడి విధులకు ఎగనామం పెడుతూ ప్రజలను అసౌకర్యానికి గురి చేసే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా కొరడా జులిపిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను



# అంగన్వాడి కేంద్రాల్లో కూరగాయల సాగు

**(మొదటి పేజీ తరువాయి..)**

కూరగాయల సాగు చేయనున్నారు. ప్రస్తుతము అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు కోడిగుడ్లు బాలామృతము మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాజా కూరగాయలతో కూరలను తయారుచేసి అందించేందుకు చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4,206 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. 1294 కేంద్రాలకు సొంత భవనాలు ఉండగా, 2912 కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 2,096 కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలో 1209 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. మొదటి విడతగా పక్కా భవనాలు ఉన్న కేంద్రాల్లో సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను సాగు చేసి పండించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రీన్ గార్డెన్ ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వివిధ రకాల కూరగాయలను పండించేలా చర్యలు తీసుకుంటున్నారు. కూరగాయల సాగును అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు ఆయాలు నిత్యం పర్యవేక్షించాల్సి ఉంటుంది. సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు చేస్తే చిన్నారులకు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం అందించవచ్చని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1294 అంగన్వాడి కేంద్రాల్లో కూరగాయలను సాగు చేసేందుకు టీచర్లకు ఆయాలకు అవగాహన కల్పించారు. సిడిపిఓ లకు బాధ్యతలను అప్పగించారు. సరైన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకొని కూరగాయల సాగు చేయనున్నారు. ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులతో పాటు ఆయా కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు, ఆయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్రాల్లో పాలకూర, చుక్కకూర, కరివేపాకు, దొండకాయ, బెండకాయ, చిక్కుడుకాయ, టమాట, సొరకాయ తదితర కూరగాయలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొక్కలను కూడా ప్రభుత్వము సరఫరా చేస్తుంది. ఒక్కొక్క కూరగాయ రకానికి సంబంధించి ఐదు మొక్కలు అందజేయనున్నారు. నీటి సౌకర్యాన్ని కల్పించి సమర్థవంతంగా కూరగాయల తోటల సాగు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు చదువుకుంటున్నారు. కేంద్రాల్లో చదువు పూర్తి కాగానే ప్రథమ తరగతిలో పాఠశాలల్లో అడ్మిషన్ చేస్తున్నారు. ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేస్తు న్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

లేనిపక్షంలో ఇప్పటికే ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో మూతపడుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ మాత్రం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని విద్యార్థులను చేర్పించి బలవపేతం చేయాలని సూచిస్తుంది.

ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.

అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారాన్ని చిన్నారులకు అందించి సంఖ్యను పెంచి చదువు పూర్తి కాగానే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ తరగతిలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు.

# దూకుడు పెంచిన జిల్లా కలెక్టర్



**(మొదటి పేజీ తరువాయి..)**

అధిగమించండంలో అలసత్వం ప్రదర్శిస్తున్న క్షేత్రస్థాయి అధికారులను సైతం వదలకుండా ఒకవైపు సస్పెన్షన్ వేటు, మరోవైపు షోకాజ్ నోటీసులు జారీ చేస్తుండడంతో రోజుల తరబడి విధులకు ఎగనామం పెట్టే కొంతమంది అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో స్థానికంగా ఉండి సకాలంలో విధులకు హాజరు కావాల్సిన కీలక శాఖల అధికారులే రాజధానిలో మకాం పెట్టి సమయపాలన పాటించకుండా మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు విన్న జిల్లా కలెక్టర్ మారుమూల మండల కేంద్రాల్లోని ప్రభుత్వ శాఖల పనితీరును ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా ... ఇటీవల ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అడ్డికి పావుశేరు మధ్యదళారీలకు అమ్ముకోకుండా క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేలా చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా...?, మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారా అనే కోణంలో నేరుగా ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరిస్తుండడంతో అసలు గుట్టు వెలుగులోకి వస్తున్నాయి. నీళ్ళ చారుతో వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వహాకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు అందుకు బాధ్యులైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 19న సర్వేల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి శివరాత్రి



సామ్యూల్ రాగిజావ కాళ్ళ మీద తీవ్రంగా గాయపడిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ తెప్పించుకుని సదరు పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించే వైద్యాధికారులు మొక్కుబడిగా విధులకు హాజరవుతున్న తీరుపట్ల జిల్లా కలెక్టర్ తీవ్రంగా మందలించడంతో పాటు బాధ్యులైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు మరోసారి పరిస్థితులు పునరావృతం అయితే చర్యలు కఠినతరంగా ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల గుండాల, ఆలేరు, భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, తదితర మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కొంతమందికి షోకాజ్ నోటీసులను జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేసే వైద్యసిబ్బంది నిర్లక్ష్య ధోరణిపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించి అకస్మిక తనిఖీలు చేస్తుండడంతో ఎక్కడ తాము దొరికిపోతామోనని సిబ్బంది సకాలంలో విధులకు హాజరవుతూ రోగులకు సేవలందిస్తున్న తీరుపట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో చేరిన మూడు రోజుల నుంచే జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లాలోని మారుమూల ప్రాంతాలను అకస్మిక తనిఖీలు చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరికలను జారీ చేస్తుండడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు సైతం పనిచేసే ప్రదేశాలకు అందుబాటులో ఉండి సకాలంలో హాజరుకావాల్సిన వాతావరణం యాదాద్రి జిల్లాలో నెలకొంది. వచ్చిన మూడు మాసాల్లోనే కలెక్టర్ హనుమంతరావు పాలనపై తనదైన



ముద్ర వేసుకుంటూ నిత్యం వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రాకుండా స్థానికంగానే ప్రజల నుంచి వచ్చే అర్జీలను తక్షణమే పరిశీలించి పరిష్కారం చూపాలంటూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తుండడంతో రెవెన్యూ శాఖలో కొంత అలజడి నెలకొంది. అటు సంక్షేమ హస్టల్స్‌లో తనిఖీ చేయడంతో పాటు జిల్లా స్థాయి అధికారులు రాత్రి వేళలో బస చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను గుర్తించాలంటూ అప్రమత్తం చేయడంతో హస్టళ్ళలో విద్యనభ్యసించే విద్యార్థుల నుంచి జిల్లా కలెక్టర్ మన్ననలను పొందుతున్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సైతం సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వకుండా కింది స్థాయి అధికారులను పంపితే శాఖాపరమైన చర్యలు ఎదుర్కొనక తప్పదని జిల్లా కలెక్టర్ హెచ్చరికలను జారీ చేస్తుండడంతో కీలకమైన అధికారులందరూ ప్రజావాణిలో పాల్గొంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు అడుగులు ముందుకు వేస్తుండడం విశేషం. జిల్లా కలెక్టర్ దూకుడు పెంచడంతో విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే ఎక్కడ సస్పెన్షన్ వేటు గురి కావాల్సి వస్తుందోనని కీలకమైన శాఖలో పనిచేసే అధికారుల్లో అలజడి మొదలైంది.

## సరికొత్త ఆశలతో..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ వేడుకల సంబరాలతో అపశృతులు దొర్లకుండా పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. గత సంవత్సరానికి ముగింపు పలుకుతూ నూతన సంవత్సర సంబరాలు జిల్లా వ్యాప్తంగా అంబరాన్నింటాయి. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లలు దగ్గర్నుంచి పండుముసలి వరకు 2024 డిశంబర్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కుల,మత వర్గ బేధాలను పక్కనపెట్టి వేడుకలు జరుపుకున్నారు. తీపి, చేదు జ్ఞాపకాలకు స్వస్తిపలికి 2025 సంవత్సరానికి సాదరంగా స్వాగతించారు. కోటి ఆశలను మోసుకుంటూ కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టి ఆనందం పంచుకున్నారు.సోషల్ మీడియాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు హల్‌చల్ చేశాయి.

**మందుబాబులకు ..పోలీసుల బ్రేకులు**

పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పే సంబరంలో మద్యం సేవించి వాహనం నడిపితే పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కోరడా ఝూలిపిస్తామని హెచ్చరించడంతో మందుబాబులకు బ్రేకులు పడ్డాయి.సాయంత్రం నుంచి ఉదయం 6 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసే ందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు.దీంతో రహస్యంగా మందును సేవించి పోలీసులకు దొరక కుండ ఇంటి దారి పట్టారు.బహిరంగంగా చిందులు వేయకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.దీంతో నగరంలో సంబరాలు సాదాసీదాగా జరిగాయి.

## దమ్ము చక్రాలతో ధ్వంసమవుతున్న రహదారులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర ్గంలోని మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, పాలకీడు, గరిడేపల్లి, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మండలాలలో గ్రామీణ రహదారులపై ఇష్టం వచ్చినట్లుగా కొంత మంది దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు నడుపుతు ఒడటంతో ధ ్వంసమై రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలతో గత ంలో చాలా గ్రామాలకు రహదారులు లేకపోవడం, అలాగే కంకర, మట్టి రోడ్లుగా ఉన్న రహదారులను కోట్లాది రూపాయలు మంజూరు చేసి బిటి రోడ్లుగా రోడ్లను విస్తరించి గ్రామీణ ప్రాంతాల రహదారులను ఒకవైపు అభివృద్ధి చేస్తుంటే కొంత మంది రైతులు, ట్రాక్టర్ డ్రైవర్లు వ్యవసాయ పనులకోసం ట్రాక్టర్లను వాడే క్రమంలో ఫుల్ వీల్స్ కల్టివేటర్లతో బిటి రోడ్లపై ఇష్టం వచ్చ ్చినట్లుగా నడపడం వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతిని కొంతకాలానికే గుంతలమయంగా మారి తిరిగి రోడ్లు ఎప్పటి లాగా మారుతున్నాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే నిమిత్తం డొంకలు, మట్టిరోడ్లు ఉన్న రహదారులను సుందరంగా తీర్చి దిద్దడానికి నిధులు వెచ్చిస్తూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంటే కొంత మంది అవగాహన లేని వ్యక్తుల చర్యల వల్ల ఈ బిటి రో డ్లు మొత్తం పూర్తిగా దెబ్బతింటున్నాయి. వ్యవసాయ పనులు చేసే రైతులు దమ్ము చక్రాలను, ట్రాక్టర్‌ను వ్యవసాయ పొలంలోకి దించుకొని వీల్స్ చక్రాలు (దమ్ము చక్రాలు) బిగించుకొని వ్యవసాయ పనులైన దమ్ము చేసుకోవాలి, కానీ వరినాట్ల కోసం కొంత మంది నిబంధనలకు విరుద్ధంగా, తమకు ఇష్టం వచ్చినట్లుగా దమ్ము చ క్రాలు ముందే బిగించుకొని రోడ్లపై ట్రాక్టర్లు తిప్పడం ద్వారా కొత్తగా వేసిన రోడ్లన్నీ రోజులు, నెలల కాలంలోనే దెబ్బతింటూ రహదారులు అస్తవ్యస ్తంగా మారుతున్నాయి. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, పోలీస్ అధికారులు ఈ విషయంలో గ్రామీణ ప్రజలను, రైతులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర ్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, మేధావులు ఆ దిశగా ట్రాక్ ్టర్ యజమానులకు, డ్రైవర్లకు, రైతులకు అవగాహనతో కూడిన విషయాలు తెలియజేసి రహదారులు దెబ ్బ తింటే నిధులు తెచ్చి నిర్మించుకోవడం కష్టమవుతుందనే విషయం తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పంటలు పండించే రైతువల్ల ప్రజలకు కావలసిన అన్ని రకాల ఆహా ర పదార్థాలు లభిస్తున్నా కొంతమంది వల్ల రహదారులు దెబ్బతింటున్న విషయం తెలుసుకొని దమ్ము చక్రాలను వాడే రైతులు వాటికి రోడ్లు దెబ్బతినకుండా ఉంటే రబ్బర్‌లను వాడటం, అలాగే వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లిన తర్వాత దమ్ము చక్రాలను బిగించుకొని వ్యవసాయ పని పూర్తి కాగానే వాటిని తొలగించి రహదారులపై వాహనాలు వచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని పలువురు కోరుతున్నారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి

మోత్కూర్ డిసెంబర్ 31 ప్రభాతవార్త.



బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. మంగళవారం నాడు బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద స్థానిక బీసీ నాయకులతో కలిసి శ్రీనివాస్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర వచ్చి 77 సం... దాటినా బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగంతో సతమతమవుతూ ..ఇంకా 27 కులాలు సంచారజాతులుగా జీవితాలతో ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు.. రానున్న స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో పోటీ బీసీలు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి తమ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని పిచ్చయ్య, పురుగుల నర్సింహ్మా, గుండగోని రామచంద్రు గనగాని నర్సింహ్మా, తుప్పతి బీరప్ప, కలిమెల నర్సయ్య, నోముల రమేష్ నేత మన్నెం అంజయ్య బొడ్డుపల్లి మైసయ్య, బుర్ర సంతు, దంతూరి మహేష్, సుధగాని పాండు, తండ సత్తయ్య, బత్తిని ప్రభాకర్, కూరెళ్ల శ్రీ రాములు లోడే రాజు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ కాలమానిని ఆవిష్కరణ.

మోత్కూర్ డిసెంబర్ 31 ప్రభాతవార్త.




పి ఆర్ టి యు టీఎస్ 2025 సంవత్సర కాలమానిని క్యాలెండర్ ను మోత్కూర్ మండల విద్యాధికారి పి ఆర్ టి ఎస్ రాష్ట్ర నాయకులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులందరూ నిబద్ధతతో పనిచేసి మన పాఠశాలలను పరిరక్షించుకోవాలని కోరినారు.అదేవిధంగా ప్రభుత్వం పి ఆర్ సి కి సంబంధించిన నివేదిక వెంటనే తెప్పించుకొని ఉద్యోగులందరికీ పిఆర్సీ ని అమలు చేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.వెంకటయ్య, ఈ.రాం ప్రసాద్, బత్తిని రామకృష్ణ, రాజిడి రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్య క్షులు డి. అరవిందరాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బందారు మల్లయ్య గారు, జిల్లా కార్యదర్శి గంధం శ్రీనివాసరావు గారు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ గాదె వెంకటేశ్వర్లు, పసునూరు సుధాకర్, మండల అసోసియేట్ అధ్యక్షులు కదారి నర్సయ్య, మండల కార్యదర్శి గూడూరు రవి, మహిళా ఉపాధ్యక్షురాలు మరి జయ శ్రీ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు శ్రీమతి స్వప్న, కవిత, శ్రీ మేకల శశి కుమార్, తాడూరి అంజయ్య, అశోక్, శ్రీనివాస్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు...

## 100 మీటర్ల రన్నింగ్ లో ఎస్కే రేష్మ ఎంపిక

ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :

అండర్ 19 బాలికల విభాగంలో వెంకటాపూర్ మైనారిటీ కళాశాల విద్యార్థిని ఎస్కే రేష్మ ఎంపికైంది. అక్టోబర్ 25 నుండి 28న హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా శ్రీ అథ్లెటిక్స్ అండర్ 19 లో ఆమె ఎంపిక కావడం అభినందనీయం ఈనెల 30 31న జింఖానా గ్రౌండ్, హైదరాబాదులో నిర్వహించిన తృతీయ స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ వందన మరియు పిడిటి నవ్య కళాశాల బృందం రేష్మను అభినందించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం

పైళ్ల సోమిరెడ్డి.

**మోత్కూర్ డిసెంబర్ 31 ప్రభాతవార్త.** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం కొండాపురం గ్రామానికి చెందిన బీస్ వెంకటయ్య అనారోగ్య కారణంగా మృతి చెందాడు మాజీ మండల అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి మంగళవారం వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీరు కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య మెంట నాగేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కారు పోతుల వెంకన్న బాలెంల మధు తదితరు పాల్గొన్నారు



## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం:

ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 31 ప్రభాతవార్త:



మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన పందుల మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నరసయ్య, కుసుమను సత్య నారాయణ, ఆలంశెట్టి పరశురాములు, వార్డ్ మెంబర్స్ గజ్జెల్లి పరుశు రాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుబ్బురు కనకయ్య, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి నరసయ్య, గజ్జెల్లి జానీ, బత్తిని మహేష్, జంపాల మచ్చగిరి కొత్తపెల్లి సత్తయ్య, ఆలంశెట్టి యాదగిరి, అల్లం శెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ ఓడ బలిజ సేవా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 31(ప్రభాతవార్త).



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో "ఓడ బలిజ సేవా సంఘం" రాంనగర్ గ్రామ కమిటీ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గార శ్రీను, ఉపాధ్యక్షులు బద్ది రామారావు, గౌరవ అధ్యక్షులు గగ్గూరి మెలిస్, కార్యదర్శి గారపు రాంబాబు, కోశాధికారి గార శశి కుమార్, ముఖ్య సలహాదారి బొల్లె పెద్దన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది మహేందర్, గౌరవ ప్రధాన ముఖ్య సలహాదారి బొల్లె గాలిబు, కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, గార లచ్చన్న, గగ్గూరి నరసింహారావు, అల్లి స్వామి, గార కృష్ణ, గార చిట్టిబాబు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గార శ్రీను మాట్లా డుతూ, సంఘ నాయకులు సభ్యులు నా మీద నమ్మకంతో అధ్యక్షు నిగా ఎన్నుకోవడం పట్ల సంఘ అభివృద్ధికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలోకుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 31 మిలటరీ మద్యం బాటిళ్ల పట్టివేత..నాటుసారా, బెల్లం స్వాధీనం

-మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి



**మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త** అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను పట్టుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన సత్యనారాయణ, నల్లగొండకు చెందిన ప్రవీణ్‌లుఅక్రమంగా తరలిస్తున్న 31 మిలటరీ మద్యం సీసాలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతో పాటుదామరచర్ల మండలంలోని కొండ్రపోల్, మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామాలలో దాడుల్లో నిర్వహించి నాటు110 కిలో నల్లబెల్లం, 25 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సారా, బెల్లం రవాణా చేస్తున్న మారుతీవ్యాన్, ద్విచక్ర వాహనా లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో లావూరి బాలకోటి, ఎండి రెహమాన్, మహంకాళీ రాము, బలిగా శ్రీను, నునావత్ రమేష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు రాఘవేందర్‌గౌడ్, వై.లావణ్య, ఎస్‌కె ఫర్వీన్, సిబ్బంది ఎస్‌కె లతీఫ్, బండారు నరేష్, శ్రీనివాస్‌రెడ్డి,సిహెచ్ ప్రభువరం,ఆర్.అనిల్‌కుమార్, సుభాష్, కరుణాకర్, పి.రమణ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

చండూరు రూరల్,డిసెంబర్31,ప్రభాతవార్త:



మండలంలోని ఉడుతలపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కోల మల్లమ్మ (120)సోమవారం రాత్రి మృతి చెందారు.నాటి రజాకార్ల పోరాటం లో కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ ధర్మభిక్షం,జోగు రంగనాయకులు,దోటి అక్కలయ్య లకు ఆమె షెల్టర్ ఇచ్చి,సహాయ సహకారాలు అందించారు. మల్లమ్మ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మారేడు కొండ చెరువులో వరి నాట్లు వేస్తే కఠిన చర్యలు

ఐ బి డి ఈ పాడి రవీందర్ రెడ్డి

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట శివారులో ఉన్న మారేడుగొండ చెరువులో వరి నాట్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని నీటిపారుదల శాఖ డిఈ పాడి రవీందర్ రెడ్డి హెచ్చరించారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. మారేడు కొండ చెరువు వర్షపాతనీటికి తెగిపోవడంతో మరమ్మతుల కు గాను టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో మంత్రి సీతక్క చేత పనులు ప్రారంభించి కట్ట మరమ్మతులు చేపడుతామని ఆయన తెలిపారు. కాంట్రాక్టర్ పనుల అగ్రిమెంట్ సైతం చేసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. వరినట్లు వేయడం వల్ల వచ్చే వరద నీటితో కట్ట మరమ్మతు పనులకు ఆటంకం కలుగుతుందని ఇది అర్థం చేసుకొని రైతులు వరి నాట్లు వేసి నష్టపోవద్దని ఆయన సూచించారు.

## వెంకటాపూర్ తాసిల్దారుగా గిరిబాబు

ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల తాసిల్దారుగా గిరిబాబు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దారు పదవి విరమణ పొందిన తరుణంలో సమ్మక్క సారక్క తాడువాయి మండలంలో తాసిల్దారుగా ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్న గిరిబాబును జిల్లా కలెక్టర్ వెంకటాపూర్ తాసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆయన త్వరలో వెంకటాపూర్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది.

# నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా దళితుడి ఎన్నిక పట్ల హర్షం

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**అనంతగిరి డిసెంబర్ 31 ప్రభాత వార్త :** కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా దళిత మహిళను ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని మొగలాయికోట గ్రామం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళితులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండ్రు అనిల్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా దళితులకు ఇవ్వడం ఎంతో ఆశించేదగిన విషయమని అన్నారు. ఏపూరి తిరుపతమ్మ సుధీర్ పార్టీకి చేసిన సేవలు గుర్తించి పదవి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దళిత ముద్దుబిడ్డ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పదవిని బాధ్యతలను తిరుపతమ్మ, సుధీర్ దంపతులు సక్రమంగా నిర్వర్తించాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏపూరి లచ్చయ్య టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోనూరు వెంకటరత్నం,



ఏపూరి బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కోండ్ జయరాజ్ అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీను, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఏపూరి నవీన్, కొండ్రు విజయరామ్ ఏర్పుల వీరబాబు, ఎర్ర వినయ్, కొండ్రు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కోదాడ డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



కోదాడ నియోజకవర్గ ప్రజలకు, కోదాడ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసం లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తన అభిమానులు, పార్టీ కార్యకర్తల తోటి కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్స రంలో అందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఆయన ఆకాంక్షించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని కుసుమ, నెమ్మది దేవమని, ప్రకాష్, రావిల్ల కృష్ణారావు, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, టెంట్ హౌస్ ప్రసాద్, పారా వెంకటేశ్వరరావు, మైలారశెట్టి భాస్కరరావు, పెద్దినేని రామారావు, ఒంటి పులి శ్రీనివాస్, ముత్తవరపు రామారావు, నల్లపనేని కృష్ణారావు, ముత్తవరపు కోటేశ్వరరావు, ముంద్రా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సన్మానం

*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మసుధీర్ నియామకం ఆయన సందర్భంగా మంగళవారం ఆయన నివాసం వద్ద పలువురు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా లతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కు న్యాయం చేస్తుందని మండలంలో కష్టపడి పనిచేసిన తిరుపమ్మ సుధీర్ లకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే పద్మావతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు నలిని, సీనియర్ నాయకులు మొక్కా లక్ష్మీ వీణ బిక్షపతి, శెట్టి జ్యోతి సతీష్, గుండు లింగరాజు, పల్లపు శీను, శ్రీరాముల శ్రీను, పోలంపల్లి వీరయ్య, వెంకటరెడ్డి, బబ్లురామ్, లక్ష్మణ్, వల్లపు శ్రీను, పెద్ద తిరుమలి, మురళి, చిన్న సామద్, మంచిగంటి వెంకటరెడ్డి, తుమ్మేటి వెంకటరామిరెడ్డి, లచ్చయ్య, లింగయ్య, నాగేందర్, పద్మ, జయమ్మ, సతీష్, గోపి, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను గౌరవించాలి

*మునగాల డిసెంబర్ 31 ప్రభాతవార్త*



పౌర హక్కులను గౌరవించాలని తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం లో భాగంగా మండల పరిధిలోని జగన్నాధపురం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌరుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఒకరికొకరు గౌరవ మర్యాదతో మెలగాలన్నారు. సమాజంలో హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఆర్ ఐ రామారావు కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు

## ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి లో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 20252026 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు గానురాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు లక్ష్యంతో ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ కేటగిరీలలో గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు డిసెంబర్ 21వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2024 25వ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులుగా తెలిపారు. 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 2025 ఫిబ్రవరి 23న గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు దరఖాస్తులను వెబ్సైట్లో సమర్పించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఉపాధి పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండలంలోని గ్రామాలలో 5 నెలల కాల పరిమితికి చేపట్టే ఉపాధి హామీ పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అన్నారు. మంగళవారం నడిగూడెం లో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉపాధి హామీ పనుల నిర్వహణలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ శ్రీనివాసరావు, ఈసీ శ్రీనివాస్, ఉపాధి సిబ్బంది సురేష్, కృష్ణ, విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## పౌర హక్కులను కాపాడుకోవాలి


*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



పౌర హక్కులకు భంగం కలిగించకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని నడిగూడెం యస్ఐ జి. అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నడిగూడెం గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ జి అజయ్ కుమార్, ఏపిఎం రామలక్ష్మి, ఇంచార్జ్ ఆర్ఐ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, విద్యుత్ లైన్ మెన్ కాసాని శ్రీను, పిఎస్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, కొండలమ్మ, శకుంతల, సవిత, కవిత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సునీత, సైదా, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులు

*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



నడిగూడెం మండల కేంద్రంలో దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీలైనంత త్వరగా విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని నిర్మాణ కమిటీ సభ్యులు దేవరంగుల వీరన్న తెలిపారు. గత కొంతకాలంగా విగ్రహ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని నిర్మాణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరంగుల దుర్గారావు, పల్లపు సాయి, దేవరంగుల అరవింద్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

నూతన సంవత్సరాన్ని ఆస్వాదిస్తూ నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2025 ఆకారంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది విద్యార్థులు ఈ సందర్భంగా కేకులు కత్తిరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలన్నారు ఆనందోత్సవాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు అనంతరం విద్యార్థులు మిఠాయిలు పంచుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రమ్య జ్యోతి మల్లిక రజియా దీన నాగమణి వీరయ్య సైదులు హర్ష రాంబాబు పాల్గొన్నారు.



# జిల్లాను సమగ్రాభివృద్ధి పరచాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

*జనగామ, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు గాను ప్రభుత్వం చర్యలుచేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. మంగళవారం జనగామ జిల్లా సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్యలతో కలిసి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీల



మేరకు ఆరుగ్యారంటీలను అమలు చేయాలని, జిల్లాను అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధిపర్చాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న బెల్టుషాపులను అరికట్టాలని, అదేవిధంగా మహిళలపై అఘయిత్యాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. అదేవిధంగా దళిత, గిరిజనుల సమస్యలు, మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని, రైతాంగం సమస్యలు పరిష్కరించి వారికి రుణాలు అందించాలన్నారు. జిల్లాలో వృత్తిదారుల సమస్యలు పరిష్కరించి వారికి అవసరమైన సదుపాయాలు అందే విధంగా చొరవచూపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తూ యువకులను సరైన మార్గంలో నడిచేలా కృషిచేయాలని తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పీడీ మత్రునాయక్

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



హైదరాబాద్ జీహెచ్ఎంసీలో పనిచేసిన గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) ఏ.మత్రునాయక్ పదోన్నతిపై జనగామ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పీడీ మత్రునాయక్ మంగళవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## తాడుతో చేతులను బంధించుకొని సమగ్రశిక్ష ఉద్యోగుల వినూత్ననిరసన

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజురోజుకు వినూత్న పద్ధతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మంగళవారం 22వ రోజున జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఏర్పాటు చేసిన సమ్మెదీక్షా శిబిరంవద్ద విధులు బహిష్కరించిన ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారంతా కూడా చేతులను తాడుతో బంధించుకొని నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీఇచ్చి నేటివరకు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో నిరవధిక సమ్మెకు వెళ్లతామని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడూరి రమేష్, బైరగోని దయాకర్‌గౌడ్, గోలి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, అన్నపూర్ణ, రాధికతోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పారాక్రీడలకు తరలిన క్రీడాకారులు

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



సీఎంకప్ 2024 టోర్నమెంట్‌లో భాగంగా హైదరాబాదులోని గచ్చిబౌలిలోగల జీఎంసీబీ స్పోర్ట్స్ స్టేడియంలో 2025, జనవరి 1, 2వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి పారా క్రీడలకు జిల్లా నుంచి ఎంపికైన 24మంది దివ్యాంగ క్రీడాకారులను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి క్రీడలశాఖ అధికారి వెంకట్‌రెడ్డి పచ్చజెండా ఊపి తరలించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ క్రీడాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం

*బచ్చన్నపేట, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :* ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం తరిగొప్పుల మండలంలో చోటుచేసుకుంది. బాధితరైతు తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ రోజువారిగానే మంగళవారం మధ్యాహ్నం గేదెకు నీళ్లుపెట్టేందుకు పొలంవద్దకు వెళ్లగా గడ్డివాము దగ్ధమైంది. 200గడ్డి కట్టలను పశువుల మేతకోసం కొనుగోలు చేశానని, గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని, రూ.30వేల నష్టం వాటిల్లిందని రైతు శ్రీనివాస్ బోరున విలపించాడు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసలు

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :* రీజినల్‌స్థాయిలో జనగామ డిపోనుంచి ప్రగతిచక్ర అవార్డులు పొందిన నలుగురు ఉత్తమ ఉద్యోగులను, డిపోలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రశంసించినట్లు డిపో మేనేజర్ ఎస్.స్వాతి తెలిపారు. నవంబర్ 2024నెలలో జనగామడిపోలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులను ప్రగతిచక్ర అవార్డులకు ఎంపిక చేయటం జరిగిందని, ఎంపికైన వారికి జనగామ డిపోమేనేజర్ ఎస్.స్వాతి ఈపీకె సాధించిన ముగ్గురు టిమ్ డ్రైవర్లకు, ఏడుగురు కండక్టర్లకు, ఇందన పొదుపు చేసిన 10మంది డ్రైవర్లకు ఒక హైర్‌బస్ డ్రైవర్‌కి మెయింటెనెన్సు విభాగంలో ఇద్దరికి మొత్తం 23మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. నెలవారీ ఉత్తమప్రతిభ చూపిన ఉద్యోగులకు నవంబర్ 2024నెలకి గాను అధిక ఎర్నింగ్స్ తెచ్చిన ఆరుగురు కండక్టర్లకు ముగ్గురు టిమ్ డ్రైవర్లకు ఇందన పొదుపు చేసిన ముగ్గురు డ్రైవర్లకు నగదు బహుమతులు అందజేయడంతో పాటు ఎక్స్‌ట్రామైల్‌లో ఇద్దరు కండక్టర్లను ఎంపికచేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. రీజినల్‌స్థాయిలో జనగామ డిపోనుంచి ప్రగతిచక్ర అవార్డులు పొందిన నలుగురు ఉత్తమ ఉద్యోగులను ప్రశంసిస్తూ ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించి ప్రయాణీకుల మన్ననలు పొందుతూ డిపోకి మంచిపేరు తేవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అవార్డు గ్రహీతలు, ఆఫీస్ సిబ్బంది, గ్యారేజ్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులు హాజరయ్యారు.

## పౌరహక్కులపై అవగాహన

*తరిగొప్పుల, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



పౌరహక్కులపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ నాగేశ్వరచారి అన్నారు. మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై శ్రీదేవి, ఎంపిడిఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేయాలని, హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కంకటి రవీందర్, వివిధశాఖల అధికారులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

*తరిగొప్పుల, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శివాలయ ప్రాంగణంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఏడెల్లి రాకేష్ రెడ్డి కన్నెస్వామి నిర్వహించిన మహా పడిపూజ పురోహితులు చెప్పల సతీష్‌శర్మ, గురుస్వామి గొలనుగొండ శ్రీను ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాపడిపూజలో స్వామియే శరణం శరణంఅయ్యప్ప అంటూ ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. ఈమహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని భజన పాటలు, భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం మహాభిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారించాలి

*బచ్చన్నపేట, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



నాగిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఉన్నతాధికారులు పరిష్కారించాలని నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు కోరారు. తాగునీటి కోసం నాగిరెడ్డిపల్లి గ్రామంలో కురుమ వాడలోని గతనెల రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్యను వెంటనే పరిష్కారించాలని సంబంధిత అధికారులను కోరుతూ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గత 25రోజుల నుండి గ్రామప్రజలు తమ తాగునీటి వ్యవస్థ కోసం వేయించినటువంటి తాగునీటి బోరువ్యవస్థను పట్టించుకోని అధికారులు ఈసమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఐలయ్య, మహేష్, స్వామి, రవి, లింగం, రవి, కనకయ్య, అశోక్ తదితరులు వార్డులోని సభ్యులు తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

## ప్రతీఎకరాకు సాగునీరు అందిస్తాం

*రఘునాథపల్లి, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



నియోజక వర్గంలోని ప్రతీఎకరాకు సాగునీరు అందించే ందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మచ్చుపహాడ్ వెళ్లే మెయిన్ కెనాల్ వద్ద ఓటీ ఏర్పాటు చేసి అక్కడ నుండి కాలువ ద్వారా గిద్దబండతండా నుండి మంగళిబండ తండా వరకు వెళ్ళు కాల్వను కొంతమంది రైతులకు సర్వే నెంబర్లు తప్పుగా ఉండడం వలన అవార్డు రాలేదని, దానిని సరిచేసి రైతులకు అవార్డు ఇప్పించి పెండింగ్ ఉన్న కాల్వను మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. రెండుపంటలకు నీళ్లు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ ఆర్డిఓ, రఘునాథపల్లి తహశీల్దార్ హసీన్, గ్రంథాలయం చైర్మన్ రాంబాబు పరిశీలించి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతులకు రావాల్సిన అవార్డుని ఇప్పిస్తామని తెలిపారు. అలాగే త్వరలోనే గ్రామాలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి. మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవి, ప్రధానకార్యదర్శి కావటిభాస్కర్, నాయకులు తదితరులున్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నాంపల్లి,డిసెంబర్31,ప్రభాతవార్త:

టిఎస్ యుటిఎఫ్ కాలమానిని,డైరీని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాస్‌రావు మంగళవారం ఆవిష్కరించారు. అదేవిదంగా పసునూరు జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల, నాంపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌తోపాటు మండలంలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో క్యాలెండర్,డైరీని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యా యుల సమస్యలను అన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించాలని



అన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చి వారిచే సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకటయ్య, కోశాధికారి రానమల్ల శ్రవణ్‌కుమార్, గ్యార సంపత్, శంకరయ్య, తెలంగాణ మోడల్ స్కూల్ పిజిటి ఎం.వెంకటేశ్వర్లు, వివిద పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం

...కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,డిసెంబర్31,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం మాల్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం వింజమూరు గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పూల యాదయ్య, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, దండేకార్ నర్సింగ్, బాదేపల్లి నిరంజన్, నిమ్మ శంకరయ్య, ఆరెకంటి మురళి, ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి కుమార్, కర్నాటి జంగయ్య, కర్నాటి గోపాల్, గజ్జ నిరంజన్, మిడిదొడ్డి యాదయ్య, మిడిదొడ్డి వెంకటయ్య, ఆరెకంటి నర్సింహ్మ, ఏర్పుల సంజీవ, ఏర్పుల సాగర్, తదితరులు ఉన్నారు.

## 20 25 సంవత్సరం టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన చిత్తలూరు సత్యనారాయణ

శాలిగౌరారం ప్రభాతవార్త డిసెంబర్ 31



శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్లో ఈరోజు టీఎస్ యుటిఎఫ్ 20 25 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వల్లాల మోడల్ స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు టి ఎస్ ఎం ఎస్ పి ఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి సత్యనారాయణ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ దామెర్ల కృష్ణయ్య కుక్క డ వు శ్రీనివాసు శ్రీరాములు సంధ్య సంగీత అనురాధ ఆంజనేయులు రవి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు

## నిబ్బత కలిగిన సమాజ ఆరోగ్య అధికారికి ఘనంగా వీడ్కోలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా తన విధులకు న్యాయం చేస్తూ నార్కట్పల్లి క్లస్టర్‌లోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండడానికి నిరంతరం కృషి చేసిన సమాజ ఆరోగ్య నిర్వాహకులు బడుగు శ్రీరాములు పదవీవిరమణ సందర్భంగా ఆయనను గ్రామానికి చెందిన నాయకులు , ప్రజలు ఎంతో ఘనంగ ఆవీడ్కోలు పలికారు. తన విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పని చేసి కరోనా కష్టకాలంలో అందరికీ అందుబాటులో ఉండి ధైర్యం కల్పించి, అవసమైన వారికి కావలిసిన ఔషధాలను అందజేసి అందరికీ నోట్లో నాలుకలా మెలిగిన అధికారి పదవీ విరహణ అనంతరం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అందరూ ఆకాంక్షించారు. వీడ్కోలు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ సన్మాన కార్యక్రమాని కి మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగుదు రవి యాదవ్, తెలుసూరి నరసింహ తదితరులు హాజరయి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కళమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన కొరివి సత్తయ్య భార్య కొరివి కళమ్మ మంగళవారం అకాల మరణం చెందారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు గ్రామస్థులు సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు గడ్డం పశుపతి, పుల్లెంల ప్రసాద్, కళ్యాణ్, నరేష్ తదితరులు నివాళులు అర్పించారు.

మునుగోడు వార్త

## చండూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

...డిఎస్పీ శివరాంరెడ్డి

చండూరు,డిసెంబర్31,ప్రభాతవార్త:



చండూరు పోలీస్ స్టేషన్‌ను అన్యువల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా మంగళవారం నల్లగొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను .సిబ్బంది విధులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఏ.వెంకటయ్య, చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్, పోలీసులు, సిబ్బంది, ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చింతపల్లి,డిసెంబర్31,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇరిగి నాగార్జున ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నాగార్జున ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, పూల యాదయ్య, దండేటికార్ మోహన్, ఆరెకంటి రాధాకృష్ణ, ఆరెకంటి జంగయ్య, రమావత్ బిచ్యానాయక్, కోటేష్, మురళి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో కష్ట నష్టాలు కూర్చి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం వచ్చింది

**అటుపైన 10 ఏళ్లు తెలంగాణలో గడీల పాలన నడిచింది**
**అది దాటి నేడు ఒక సంవత్సరం కాలంగా ప్రజా పాలన నడుస్తుంది**

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 31*





నకిరేకల్ పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన "నకిరేకల్ నియోజక వర్గంలో సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ" కార్యక్రమాల పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం (మీడియాతో ముఖాముఖి) కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ మరియు జిల్లా నుండి వచ్చిన విలేకరుల మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు....తెలంగాణలో ప్రజా పాలన వచ్చి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి ఒక సంవత్సర కాలం అయ్యింది,, ఈ సంవత్సర కాలంలో ఈ జల్లాకు అత్యధిక నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు ...గడిచిన సంవత్సర కాలంలో మా నియోజకవర్గ సంక్షేమం కోసం...ఎన్ని నిధులు ఇచ్చినారు ఏమేమి సంక్షేమ కార్యక్రమాలు తెచ్చినమో చెప్పేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం...ఎన్నో కష్ట నష్టాలకోర్చి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది అటు పైన పదేండ్లు తెలంగాణలో గడీల పాలన నడిచింది....అది దాటి నేడు ఒక సంవత్సరం కాలంగా ప్రజాపాలన నడుస్తుంది....!! గడిచిన పది సంవత్సరాల్లో 7.5 లక్షల కోట్ల అప్పులు చేసింది తీళిళీ ప్రభుత్వం..ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేసిర్రు...500 కోట్లు పెడితే బ్రాహ్మణ వెల్లాంల పూర్తి ఐయ్యి కనీసం 50 వేల ఎకరాలు అన్నా పారేవి 300+కోట్లు పెడితే పిలాయి పల్లి ధర్మారెడ్డి పూర్తి అయ్యేవీ...2000 కోట్లు పెడితే ఎ్ల స్వరంగం పూర్తి అయ్యేది,,మొత్తం 4000+కోట్లు పెడితే జిల్లా మొత్తం ప్రాజెక్టులు పూర్తి అయ్యేవి కానీ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు లను పూర్తిగా పట్టిచ్చు కొక,, లక్షన్నర కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టిర్రు.... అది కట్టిన రెండేళ్లకే కూలి పోయింది...నేడు ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే ధర్మారెడ్డి కాల్వకు 129 కోట్లు,, పిలాయి పల్లికి 90+కోట్లు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు 30 కోట్లు ఇవ్వడం జరిగింది.. ఈ జిల్లా మంత్రులకు ఈ జిల్లా పట్ల పూర్తి నిబద్ధత ఉంది అభివృద్ధి చేయాలని పట్టుదల ఉంది వీటితో పాటు మూసీ ప్రక్షాళన కూడా జరిగి తీరుతుంది మూసీ ప్రక్షాళన చేయా లని ముఖ్యమంత్రి కంకణం కట్టుకుర్రు ఈరోజు మూసీలో చేపలు కూడా బ్రతకటం లేదు అలాంటి నీళ్లతో వ్యవసాయం ఎలా చేయాలో... తెలువక రైతులు తలలు పట్టుకుంటుంటే,,మూసీ ప్రక్షాళన అడ్డుకుంటున్న తీళిళీ నాయకులకు బుద్ధి ఉండాలిగా....!!వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మూసీని ప్రక్షాళన చేయకుంటే నో మెన్ జోన్ గా ప్రకటించాల్సి వస్తుందిని చెప్పింది...నకిరేకల్ నియోజక వర్గం 80 మూసి నీళ్ళతోనే సాగైతుంది 80 నీళ్ళు ఉపయోగం కాకుంటే ఈ నియోజకవర్గం ఎడారిగా మారు తుంది....!!ఈ నియోజకవర్గంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రజాపాలన నడుస్తుంది...మన నియోజక వర్గ ప్రాజెక్టులకు నిధులు వచ్చినయ్ ఇగ అయిటి పాముల లిఫ్ట్ కూడా జూన్ నాటికి పూర్తి చేస్తాం రైతురుణమాఫీ దాదాపు నియోజక వర్గంలో 368 కోట్ల చీలుకు రుణాలు మాఫీ ఐనయ్ 1000మందికి పైగా ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి ఇచ్చినం శివితీ ద్వారా 103 కోట్లతో రోడ్లు వేసినం పంచాయతీ రాజ్ ద్వారా 53 కోట్లతో రోడ్ల పనులు ప్రారంభించినం...శీదీనీ ద్వారా 10 కోట్లు తెచ్చినం మొత్తంగా ఈ సంవత్సర కాలంలో 1238 కోట్లు ఈ నియోజకవర్గం కి మంజూరు చేసుకున్నాం... ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి 200 కోట్లు మంజూర్ అయ్యింది...!! నూతన సంవత్సరంలో మా ప్రియారిటీ నకిరేకల్ ల్లో నిర్మాణంలో ఉన్న 100 పడకల హాస్పటల్ ను పూర్తిచేస్తాం నకిరేకల్ టౌన్ లో ప్రధాన రోడ్డు మరింత సోగసులు దిద్దుతాం...ట్రాఫిక్ సమస్యలను తీరుస్తాం....!! వచ్చే 2025 లో పూర్తిగా దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను యుద్ధ ప్రాతిపదకణ పూర్తి చేస్తాం..రామన్న పేట మండలం లో జనంపెల్లి ఇస్కిల్ల ఉత్తటూర్ మాండ్ర నార్కెట్పల్లి వరకు ఉన్న పాత రాచకాల్వ పూర్తి చేపిస్తా.. ప్రశ్న 1: మూసి ప్రక్షాళనకు ఇప్పటి వరకు ఏమైనా నిధులు ఇచ్చిందా ప్రభుత్వం,,, జవాబు : ఇంకా దీశిళి కాలేదు కొన్ని ఏజెన్సీలు వర్క్ చేస్తున్నయ్ దానిమీద....!! ప్రశ్న :2నకిరేకల్ నియోజక వర్గంలో ప్రాజెక్టులను పూర్తి చేయటానికి డెడ్ లైన్ ఏమైనా పెట్టుకున్నారా జవాబు :2025 డిసెంబర్ నాటికీ పిలాయిపల్లి ధర్మారెడ్డి పూర్తి చేస్తాం ప్రశ్న :3నకిరేకల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ అసంపూర్తిగా ఉంది జవాబు : నేను గెలువగానే దానిమీద పూర్తి రివ్యూ చేశాను అది కట్టిన కాంట్రాక్టర్ కి అగ్రి మెంటే కాలేదు దాన్ని పట్టుకోవాలంటే ముందు కట్టిన కాడికి ఆయనకు బిల్లులు ఇప్పియ్యాలి,, అది ఎలా సాధ్యమో చూస్తున్నాం.... అగ్రిమెంట్ లేకుండా వర్క్ చేయటం తప్పు కదా??? ప్రశ్న :4నకిరేకల్ పట్టణంలో బస్టాండ్ సమస్య జవాబు : పోలీస్ స్టేషన్ ప్లేస్ లో బస్టాండ్ తీసుకొచ్చి,, పోలీస్ స్టేషన్ ని అక్కడి మార్చే ఆలోచన చేస్తుప్రశ్న :6 రామన్న పేట పట్టణంలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు జవాబు: 40 లక్షలతో అన్ని మండల కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టిస్తాం ప్రశ్న ఇంటిగ్రెటెడ్ పాఠశా లచిట్యాల మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తారా చిట్యాల మార్కెట్ నుండి 8 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ లో ఉన్నాయి ఆదాయం కోల్పోతున్నాం వాటిని చిట్యాల మార్కెట్ లో కలపడం గూర్చి జవాబు :ఇంటిగ్రెటెడ్ స్కూల్ అనేది ఒకచోట కడతారు డానికి ఒకే చోట 30 ఎకరాలు కావాలి స్థల పరిశీలన జరిగింది రామన్న పేట, నార్కెట్పల్లి వ్యవసాయమార్కెట్ లు సబ్ మార్కెట్ నుండి మార్కెట్ లుగా ఐతున్నాయి చిట్యాల ఎనిమిది గ్రామాలు కూడా ఇక్కడే చేర్చుతం... ప్రశ్న : రామన్న పేట హాస్పిటల్ 100 పడకల గురుంచి జవాబు : త్వరలో రామన్న పేట హాస్పిటల్ నీ 100 పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేస్తాం ప్రశ్న : కట్టంగూర్ టౌన్ లో మరో అండర్ పాస్ ఏర్పాటు చేయాలి...!!జవాబు : నేషనల్ హైవే 6 లైన్ ఐతుంది అందులో బాగంగా అండర్ పాస్ చేపిస్తా ప్రశ్న : చిట్యాల భువనగిరి రోడ్డు వేడెల్పు చేయాలి...!! జవాబు : చిట్యాల టూ భువనగిరి రోడ్డు నేషనల్ హైవే ఐతుంది ,, ప్రశ్న : నకిరేకల్ టౌన్ కడపర్తి రోడ్ బాగు చేయాలి జవాబు : త్వరలో కడపర్తి రోడ్ రెండు లైన్ లుగా పూర్తి చేస్తాం ప్రశ్న : మిముల్ని ముందుగా ఈ ఫోగ్రాం చేపట్టినందుకు అభినందనలు సార్ నార్కెట్పల్లి పట్టణం మెన్ రోడ్ సమస్య తీర్చాలి.. జవాబు : త్వరలో పూర్తి చేస్తానుఈ కార్యక్రమంలో పూజలశంబయ బొల్ల వెంకట్రెడ్డి శ్యామల శ్రీనివాస్ నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి నగరికల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతుపల్లి మండలాధ్యక్షులు కంపసటి శ్రీనివాస్ యాదవ్ కట్టంగూరు మండల అధ్యక్షులు సుక్కయ్య గౌడ్ నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చెవు గోని రజిత శ్రీనివాస్ గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మరియు నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు కోట మల్లికార్జున్ భయ్యా ముత్తయ్య ఎస్ కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

## జనవరి ఒకటి వద్దు ఉగాది మనకు ముద్దు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

పాశ్చాత్య సంస్కృతికి ప్రతీక అయిన జనవరి ఒకటి మనకు వద్దు మన సాంప్రదాయానికి ప్రతీక అయిన ఉగాది నూతన సంవత్సరాది మనకు ముద్దు అని జనవరి ఒకటి నాడు తాగి తందనాలు ఆడి చిందులు వేయడం తప్ప ప్రకృతిలో ఎటువంటి మార్పులు రావని, స్వదేశీ సాంప్రదాయం పక్కనబెట్టి విదేశీ సంస్కృతిని పాటించడం తగనది దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సంఘపాక రాంబాబు అన్నారు.మంగళవారం చెర్వు గట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు సాంప్రదాయ దస్తులు ధరించాలని తెలియజేస్తూ సంబంధిత ఫ్లెక్సీని ఆవిష్కరించి ఏర్పాటు చేసి మాట్లాడారు.చెర్వుగట్టు దేవస్థానంలో సాంప్రదాయమైన అనగా మహిళలు నుదుటిన బొట్టు ,గాజులు , మంచి కట్టు బట్టులు ధరించాలని, పురుషులు షర్టు లాగులు కాకుండా పంచ ధరించి పద్ధతయిన వస్త్రధారణతో దేవస్థానానికి రావాలి అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశ్, కల్లూరి కార్తీక్, క్రాంతి కుమార్, బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి శివ,దేవస్థాన అధికారులు సురికంటి ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి, వంశీ, బాతరాజు గణేష్, నర్సి రెడ్డి,పురోహితులు సురేష్, సిద్ధూ, జగదీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.






## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి

హంస ఫౌండేషన్ చైర్ పర్సన్ చెరుకు లక్ష్మి



**నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 31** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న ఆధ్వర్యంలో ముద్రించిన సావిత్రిబాయి పూలే వేడుకల బ్రోచర్లను నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో డాక్టర్ చెరుకు లక్ష్మీ గృహంలో బ్రోచర్లను ఆవిష్కరించినారు అనంతరం ఆమె మాట్లాడుతూ అగ్రవర్ణ పెత్తందారులకు వ్యతిరేకంగా తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్య నేర్చుకొని 1848 జనవరి 1న బడుగు బలహీన వర్గాల బాల బాలికల కోసం పాఠశాలను స్థాపించి నారు నాటి బ్రాహ్మణ సమాజం అవమానపరుస్తూ హేళన చేశారు అయినా గానీ ధైర్యశాలి అయినా సావిత్రిబాయి పూలే నాటి కాలంలో సతీసహగమన ఆచారం వితంతువులకు పునర్వివాహం దురాచారాలను రూపుమాపి చీకటిని ప్రాణదోలీ సమాజంలో వెలుగులు నింపిన గొప్ప జ్ఞాన జ్యోతులను వెలిగించింది మనమందరం ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జనవరి 5 2025 న హైదరాబాద్ మహానగరంలో చిక్కడపల్లి నందు త్యాగరాయ గాన సభలో హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతిభావంతులు కవులు కళాకారులు రచయితలు సామాజికవేత్తలు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ నేషనల్ అవార్డు 2025ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేస్తారు ఇట్టి కార్యక్రమాన్ని సాహితీవేత్తలు సామాజిక కార్యకర్తలు కళాభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో బోడ సునీల్ వంగూరి ప్రసాద్ బట్ట శ్రీనివాస్ కారుపాట అంబేద్కర్ వంగూరి శ్రవణ్ వంగూరి వెంకీ ముక్కాముల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కడపర్తి స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు మెటీరియల్ పంపిణీ

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 31*



నకిరేకల్ మండలం కడపర్తి స్కూల్ విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్ ప్యాకెట్స్, చాక్లెట్స్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపిపిసి చైర్మన్, పేరెంట్స్, గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులు 22వ రోజు రోడ్లు ఊడ్చుతూ నిరసన

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 31**

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగాని రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన చర్చలు నిరాశను మిగిల్చాయాని , రెగ్యులర్ చేస్తూ జీవో ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు గా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్య తేజ హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్ర శేఖర్, ఎమ్ నీలాంబరి,మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధి కారి పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత,



కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండునాయక్,జానయ్యా,చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ,నా పిల్లలను చావనివ్వండి

### ...టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రెండవ భార్య వసంత



**నల్లగొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:**

నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్ఐగా పని చేస్తున్న జల మహేందర్‌ను తాను రెండవ వివాహం చేసుకున్న విషయం ఆయన మొదటి భార్య జ్యోతితో పాటు వారి కుటుంబ సభ్యులకు సైతం తెలుసని ఎస్ఐ మహేందర్ రెడ్డి రెండవ భార్య జాల వసంత తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో తన పిల్లలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.తాను మొదటగా వివాహం చేసుకున్నానని, వివాహమైన ఏడేళ్ల తరువాత తన భర్తతో కొన్ని కారణాల వల్ల విడాకులు తీసుకున్నానని ఆమె తెలిపారు.అనంతరం పరిచయమైన ఎస్ఐ మహేందర్‌ను ఇష్టపడి 2014 ఎప్రిల్ 12 వ తేదీన శ్రీశైలంలో ప్రేమ వివాహం చేసుకున్నామని, వివాహం చేసుకున్న కొద్ది రోజుల తరువాత విషయం ఆయన మొదటి భార్య జ్యోతితోపాటు వారి కుటుంబ సభ్యులకు సైతం తెలుసన్నారు.ఈ విషయంపై మొదట గొడవ జరిగినా ,ఆ తరువాత ఆమెకు పిల్లలు లేకపోవడంతో ఈ వివాహాన్ని అంగీకరిచంఇ ,వేరువేరుగా ఉండేందుకు ఒప్పుకున్నారని చెప్పారు.కాగా తనకు పెద్ద పాప పుట్టిన ఆరేళ్ల తరువాత జ్యోతికి ఐవిఎఫ్ ద్వారా పిల్లలు పుట్టారని,ఆమెకు పిల్లలు పుట్టిన తరువాత తనను దూరం పెట్టాలని పలుమార్లు ఇబ్బంది పెట్టారని,జ్యోతితోపాటు ఆమె కుటుంబ సభ్యులు తనను మానసికంగా చాలా ఇబ్బందులకు గురి చేశారని వసంత ఆరోపించారు.2016లో ఎస్ఐగా మహేందర్ సైబరాబాద్ కమీషనరేట్‌లో పని చేస్తున్న సమయంలో జ్యోతి అప్పుడు కమీషనర్‌కు ఫిర్యాదు చేయగా, క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేయగా, ఆరు నెలలు విధులకు దూరంగా ఉన్నారని అన్నారు.అనంతరం పోలీసు అధికారులతోపాటు పెద్దమనుషుల సమక్షంలో కూడా పలుమార్లు మాట్లాడుకుందామని చెప్పారన్నారు.ప్రస్తుతం తన కూతురుకు 12 సంవత్సరాలు,బాబుకు ఏడేళ్లు ఉన్నాయన్నారు. కావాలనే తనను ,తన పిల్లలను చిత్రహింసలకు గురి చేస్తున్నారని,ఈ వేధింపులు భరించడం తమవల్ల కావడంలేదని,నన్ను నా పిల్లలను చావనివ్వండని ఆవేధన వ్యక్తం చేశారు.నా పిల్లలకు అవసరమైతే డిఎన్ఏ టెస్ట్ చేయించండి...పిల్లలు మహేందర్‌కు పుట్టలేదంటే వెంటనే వెళ్లి పోతానని స్పష్టం చేశారు.

# భక్తజన సంద్రంగా చెర్వుగట్టు

### ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు

### స్వామి అమ్మవార్లకు లక్షపుష్పార్చన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త** ప్రజల ఆరోగ్య మానసిక రుగ్మతలను తర్చుతూ వారి కోరికలను నెరవేర్చే భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అమావాస్య సందర్భంగా భక్తులతో పోటెత్తింది.మంగళవారం అమావాస సందర్భగంఆ తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో గట్టు ప్రాంతమంతా జనసంద్రాన్ని తలపించింది.తెల్లవారుఝామునుండే స్వామి వారిని దర్శించడానికి భక్తులు బారులు తీరారు.సుప్రభాత, మూలవిరాట్ అభిషేక ములు, సామూహిక అభిషేకములు ఇత్యాది కార్యక్రమాల్లో భక్తులు భక్తి శ్రద్దలతో పాల్గొని స్వామి అమ్మవార్లను పూజించారు.సాయంకాలం ప్రదోష పూజ అనంతరం భక్తుల పంచాక్షరీ నామ స్మరణల మధ్య ఆలయ మహా మండపం లో ఉత్స వమూర్తులకు లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఘాట్‌రోడ్డు, మెట్ల మార్గం అన్ని నిండిపోయాయి.చిలిని సైతం లెక్కచేకుండా స్వామి వారి సన్నిధిలో నిద్రిస్తే అన్ని సమస్యలు తీరుతాయని నమ్మే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీకి తగినట్లుగా ఏర్పాటు చేస్తున్నారు ఆలయ అధికారులు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహణాధికారి నవీన్, ఆలయ ప్రధానార్చకులు పోతుటపాటి రామ లింగేశ్వర శర్మ, అర్చక బృందం, ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# పూలే జాతీయ సేవా పురస్కారం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆరోగ్య సమస్యలకు సకైన పరాష్కారాలు చేపడంతో పాటు ఉచిత ఔషధాలు, సమస్యలను ఎదుర్కొనే మానసిక ధైర్యాన్ని కల్పించి తన విధులపట్ల ఎంతో నిబద్ధతతో పని చేసిన నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాజ ఆరోగ్య నిర్వాహకునిగా సేవలందించిన బడుగు శ్రీరాములుకు నార్కట్‌పల్లికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పూలే జాతీయ సేవా పురస్కారాన్ని అందజేశారు.మంగళవారం ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో తమ విధులనుండి పదవీ విరమణ పొందిన శ్రీరాములును సంస్థ వ్యవస్థాపకులు డా॥టి.జి.లింగం గౌడ్ , ఈసి సభ్యులు షణ్ముఖచారి, బండారు రాజ్యలక్ష్మి, జక్కల రాజశేఖర్, నాగచారిలు కలిసి శాలువాలతో సన్మానం చేసి పురస్కారాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా ఇంతే హుషారుతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, ఆపదలో ఉన్న వారికి సేవలందించాలని కోరుకున్నారు.



## నల్లగొండ




# నేడు శ్రీశ్రీ హనుమద్గాయత్రి మహోత్సవం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండలంలోని అక్కెనపల్లి శ్రీ భకాంతజనేయ స్వామి దేవాలయంలో నేడు శ్రీశ్రీహనుమద్గాయత్రీ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించనున్న కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని హనుమాన్ భక్త మండలి సభ్యులు కోరారు.దాతల సహకారంతో హోమం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.బుధవారం నిర్వహించే పూజాది కార ్యక్రమాల్లో భాగంగా గోపూజ, విఘ్నేశ్వర ఆరాధన, ఉత్స వ మూర్తులకు, మూల విరాట్‌కు అభిషేకములు, సింధూర అభిషేకములు, హనుమాన్ గాయత్రి సహిత మన్యుసూక్త,నవగ్రహ హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టనున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హక్షమం, పూజాది కార ్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ అర్చకులు,భక్తులు కోరారు.

# దళిత ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


**నార్కట్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



మాలధారణ అంటేనే సహనం అనే ప్రాధమిక సూత్రాన్ని మరిచి పోయి నిజానిజాలు తెలుసుకోకుండా విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయునిపై పాఠశా లలో విద్యార్థుల ముందే దాడి చేసి గాయపరచడం ఖచ్చితంగా భక్తి ముసుగులో మతోన్మాద శక్తుల మూక దాడి అని ఆరోపించారు కెవిపియస్ జిల్లా కిమటి సభ్యుడు దండు రవి.స్వామి మాల వేసుకున్న విద్యార్థికి పొరపాటున చేయి తగిలిందని తోటి ఉపాధ్యాయులు వారి ంచినా వినకుండా దళిత ఉపాధ్యాయునివి అయ్యప్ప మాలధారించిన విద్యార్థిని కావాలనే తన్నినావని నానా విధాలుగా దూషిస్తూ దాడికి పాల్పడి ఆయనను తీవ్రంగా గాయపరచడాన్ని కులం, మతం, భక్తి ముసుగులో మతోన్మాద శక్తుల మూక దాడిగా వర్ణించి ఇటువంటి హేయమైన చర్యలను సామాజిక ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించడంతో పాటు ప్రతిఘటించాలని ఆయన కోరారు. ప్రధానో పాధ్యాయుడిని అవమనపరిచి అందరి కాళ్ళు మొక్కించుకోవడం హేయమైన చర్య అన్నారు.దాడిచేసిన వారందిరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదుచేయాలన్నారు.రాష్ట్రంలో దళితులపైన రోజు రోజుకి దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ధనుర్మాస ప్రత్యేక పూజలు

**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నమండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం 16వ రోజు పూజలో భాగంగా నాయక్ నం పురస్కరించుకొని గోదాదేవి అమ్మవారికి ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారికి పండ్లు, గాజులు, చీరలు సమర్పించుకున్నారు.కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస పూజలు ముగిస్తాయని పూజారి రాజశేఖర్ శర్మ తెలిపారు.

## మెనూ ఖచ్చితంగా పాటించాల్సిందే జిల్లా కలెక్టర్ హనుమంతరావు





*భువనగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త :*

మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం జరిగిందని తెలిపారు.నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతి రోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ సభ్యులను కోరారు.. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లా డుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్ బాగుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. పి. ఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యే తో విద్యార్థుల తల్లి దండ్రుల కు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి లో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయాలన్నా రు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు.మంచిగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసు కోవడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని , దాని వలన విద్యార్థులు చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయురాలు అండాలు , ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించాలి

*వలిగొండ డిసెంబర్ 31 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారానే గుర్తించాలని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని, ఇండ్ల మంజూరిలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతను పాటించాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు లేక సంవత్సరాలకొద్దీ అద్దె ఇళ్లలో నివాసం గడుపుతున్నారని వారందరికీ ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఉన్నారు.పట్టణంలో నిలిపివేసిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లను నిర్మాణం చేయడం వల్ల సంవత్సరం గడవక ముందే రోడ్లు పగుళ్లు ఏర్పడ్డాయని నాణ్యత ప్రమాణా లు పాటించని కాంట్రాక్టర్ పై ఉదాసీనంగా వివరించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని, పట్టణంలో మిగిలిపోయిన సిసి రోడ్లను పూర్తిచేయాలని,65 సంవత్సరాల నిండి అర్హులైన వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నానచర్ల రమేష్,నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,ధ్యానబోయిన యాదగిరి,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

కలెక్టర్ హనుమంతరావు





**బీబీనగర్ డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వానికి అందించాలన్నారు. పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. సర్వేను పారదర్శకంగా చేయాలని సూచించారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లతో సహకరించాలని సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్ని మారేటర్లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవాన్ని పట్టించుకోని మండల అధికారులు

దాసరి తిరుమలేష్.



**ఆత్మకూరు(ఎం ) డిసెంబర్ 31 ప్రభాతవార్త:** దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పెరిగిపోతుం దని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో మానవులకు రక్షణ లేదని, మానవుల హక్కులు సరైన రీతిలో అమలు కావడంలేదని, భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను ప్రతి పౌరుడికి అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్సి,ఎస్టీ కాలనీలల్లో ఏర్పాటు చేసే పౌరహక్కుల దినోత్సవ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల ప్రధా నఅధికారులే ఇట్టి కార్యక్రమానికి రాకుండా వివక్ష చూపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ. వెంకటేశ్వర్లు, పంచాయితీ సెంక్రెటరీ జన్ రంజన్, వీఆర్ఏ శ్రీశైలం గ్రాస్తులు మచ్చగిరి, రాజశేఖర్, కోల మల్లయ్య, బట్టు యాదయ్య, బట్టు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మ అధ్యక్షుడు మధుసూదన్ ఘనంగా సన్మానం

*బీబీనగర్ డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మంగళవారం ఇటీవల ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ మధుసూదన్ ను ఘనంగా సన్మానించారు. శాలువతో సత్కరించి మెమొంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హారిక హై స్కూల్ కరస్పాండెంట్ ఈదర శ్రీనివాస్ రెడ్డి, సాయి సంతోష్ హై స్కూల్ కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్య గౌడ్, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ , అనురాధ, హసీనా బేగం, భవాని, ఫ్లోరెన్స్, కవిత,లక్ష్మీ సుధా, హైమావతి,భవ్య లావణ్య, ఈ లావణ్య, మోనిక, అశ్విని, సునీత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*వలిగొండ డిసెంబర్ 31 ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన సరుకులచే భోజనాన్ని వండి విద్యార్థులకు వడ్డించాలని ఎంపీఓ కేదారేశ్వర అన్నారు. మంగళవారం మండలంలోని సంగం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిని, పరిసర ప్రాంతాలను, మధ్యాహ్న భోజనానికి ఉప యోగిస్తున్న కూరగాయలు, బియ్యాన్ని, పప్పులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు




# ఉపాధ్యాయురాలుగా మారి..గణితం బోధించి..విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని పరిశీలించి అహార వస్తువులు, విద్యార్థినిలకు అమలు చేస్తున్న మెనూ తదితర విషయాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిలోకి క్రిమి కీటకాలు, పురుగులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అదే విధంగా ఏర్పాటు చేసిన డైనింగ్‌హాల్లో ఫ్యాన్లుఏర్పాటు చేయాలని అదేశించారు. పాఠశాలలోని పదవ, 9వ తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయురాలుగా మారి గణితం బోధించారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతి సెక్షన్ ఈ-3,ఈ-1 వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ-3 సెక్షన్‌లో గణితంపై విద్యార్థినులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులకుఇష్టమైన సబ్జెక్టులపై అడిగి తెలుసుకోవడంతో పాటు సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న వారు ఎంత మంది? పాఠశాలలో విద్యాబోధనఎలా ఉంది? మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ తదితర పలు అంశాలపై విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో విద్యార్థి దశలోనే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సమయం వృధాకాకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పదవ తరగతిలో సాధించిన ఫలితాలు జీవితానికి పునాధి లాంటిందని, దానినినిర్లక్ష్యం చేయకుండా ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య విద్యబోధన మధ్యాహ్న భోజనంతదితర సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. అమె వెంట జిల్లా సంక్షేమాధికారిణి కృష్ణవేణి, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత, మండల విద్యాశాఖాధికారిబాలునాయక్‌లున్నారు.

## జాతీయస్థాయి పోటీలకు దామరచర్ల గురుకుల విద్యార్థిని

*మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



ఈనెల 30న సికింద్రాబాద్‌లోని జింకణగ్రౌండ్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 రాష్ట్రస్థాయిఅథ్లెటిక్స్ పోటీల్లో నల్లగొండ జిల్లా దామరచర్ల గురుకుల కళాశాల విద్యార్థిని నందిని డిస్కస్‌త్రోలో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ స్వరూపమంగళవారం తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో అమె తెలంగాణ తరుపున అడనున్నట్లుపేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ అరుణ, పిడి సంతోష, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మంగళవారం అర్థ రాత్రి ఎవరు అనవసరంగా రోడ్లపైకి రావద్దని ఎస్ఐ.వై. ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు ఈనెల 31న రాత్రి 10 తర్వాత మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేక్ కటింగ్ లు,బాణాసంచా కాల్చడం, మద్యం సేవించి నృత్యాలు చేయడం, రోడ్లపై విచ్చలవిడిగా తిరగటం చేయకూడదన్నారు. అసాంఘిక నృత్య ప్రదర్శనలకు డీజేలకు అనుమతి లేదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా జైలు శిక్ష తప్పవన్నారు. మైనర్లకు వాహ నాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. వాహనాల సైలెన్సర్లు తీసేసి, అధిక శబ్దంతో పాటు అతివేగంతో వాహనాలు నడిపడం, బైక్ రేసింగ్ లాంటివి నిషేధమన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకొని పోలీసుల సహకరించాలన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో సత్తా చాటిన ఆల్ఫా విద్యార్థులు

*త్రిపురారం: ప్రభాతవార్త:*



కరీంనగర్లో నిర్వహించిన స్పోర్ట్స్ స్కూలు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలలో మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు సత్తా చాటి రజతం తో పాటు పలు మెడల్స్ ను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఏ సలీం తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ తో కలిసి రజత పత కం సాధించిన ఆరవ తరగతి విద్యార్థిని ఏ భూమిజ రెడ్డి తో పాటు, జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు, తమ అభిరుచి కనుగునమైన క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలన్నారు. జూడో క్రీడ ఒలంపిక్స్ క్రీడగా ఉన్నందున శిక్షకులు నేర్పించిన పలు మెలకువల ద్వారా పట్టుదలతో ప్రతిభ సాధించాలన్నారు. దీని ద్వారా క్రీడా కోటలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందే వీలుందన్నారు. విద్యార్థు లను పాఠశాల స్థాయిలోనే కాకుండా సీఎం కప్ తదితర స్థాయిల్లో పాల్గొనేలా ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ ఎం ఏ సలీం, కోచ్ కే శ్రీధర్ ను తల్లిదండ్రులు అభినందించారుఅభినందించారు. అనంతరం వారికి మిఠాయిలు పంచి అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎస్ఐ.డి వెంకటేశ్వర్లు

*:వేములపల్లి , డిసెంబర్ 31 , ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మంగళవారం అర్థ రాత్రి ఎవరు అనవసరంగా రోడ్లపైకి రావద్దని (ఎస్ఐ.డి వెంకటేశ్వర్లు) తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు ఈనెల 31న రాత్రి 10 తర్వాత మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేక్ కటింగ్ లు,బాణాసంచా కాల్చడం, మద్యం సేవించి నృత్యాలు చేయడం, రోడ్లపై విచ్చలవిడిగా తిరగటం చేయకూడదన్నారు. అసాంఘిక నృత్య ప్రదర్శనలకు డీజేలకు అనుమతి లేదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా జైలు శిక్ష తప్పవన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. వాహనాల సైలెన్సర్లు తీసేసి, అధిక శబ్దంతో పాటు అతివేగంతో వాహనాలు నడిపడం, బైక్ రేసింగ్ లాంటివి నిషేధమన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకొని పోలీసుల సహకరించాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

*రాజాపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

రాజాపేట మండలం పుట్టగూడెం తండా లో నిరుపేద కుటుంబానికి మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్. టీ. సెల్ అధ్యక్షులు రామ్ జీ నాయక్ 50కేజీల..బియ్యం ..అందించి పరామ ర్శించారు. ఇటీవల కాలంలో గూగులోతు భిలునాయక్, భూక్యా పుర్య నాయక్ అనారోగ్యం కారణంగా చనిపోయారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యం సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మన్య నరసింహ, రమేష్,సీతారాం, చందు నాయక్, రవి, రాజు, నామా నాయక్ లు, ఎల్. హెచ్. పి. ఎస్. మండల అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ లు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య

*:మాడుగులపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండల ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ అభిమానులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు (టీపిసిసి ) రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య. ఈ సందర్భంగా మండలం లోని కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు నూతన సంవత్సరంలో, నూతన ఆలోచనలతో నూతన అభివృద్ధి లో కొనసాగాలని, తిరిగి మండలంలో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలునకై, ప్రతి ఒక్కరు కృషి కృషి చేయాలని,మండల కాంగ్రెస్ నాయకులకు, పార్టీ అభిమానులందరికి ప్రజలందరికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఏ బోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఆలేరు ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళు . ఈ సంద ర్భంగా ఆయన కుటుం బాన్ని పరా మర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంత రెడ్డి ,తుర్కపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పని గట్ల సుదర్శన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, బొల్లారం జగదీష్, జర్నలిస్టులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షల

*:మాడుగులపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార*



మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతిని ధులకు, పార్టీ అభిమానుల ందరికి నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలిపిన మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తాజా మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు.నూతన సంవత్సరంలో, నూతన ఆలోచనలతో నూతన అభివృద్ధి లో కొనసాగాలని, తిరిగి మండలంలో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలునకై, ప్రతి ఒక్కరు కృషి కృషి చేయాలని,మండల కాంగ్రెస్ నాయకులకు, పార్టీ అభిమానులందరికి ప్రజలందరికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# 2025లో మరింత పురోగతి సాధిస్తాం

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో 2024 సంవత్సరం ప్రత్యేకత చాటుకుందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుఇదే సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారుఈ మేరకు మంగళవారం రోజున ఆయన తనను విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారుఇదే పారదర్శకతతో 2025 సంవత్సరంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిసంక్షేమం కలగలిపి సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారుఅందుకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిం డర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పదిలక్షల రూపాయల ఆరోగ్య శ్రీ లతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక అధ్యయాలుగా చరిత్ర లో నిలిచిపోయాయన్నారు.అంతే గాకుండా అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం ,ముందెన్నడూ లేని రీతిలో సన్నాలకు 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఆయన అభివర్ణించారుఅంతే గాకుండా రెండులక్షల రైతు రుణమాఫీ ఈ ప్రభుత్వంలో సువర్ణా ద్యాయనన్నారుఖరీఫ్ సీజన్ లో దిగుబడి అయిన ధాన్యం యావత్ భారతదేశంలోనే రికార్డ్ సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల తీసుకున్న విధానాలకు అద్దం పడుతుందన్నారుకాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కింది స్థాయి కార్యకర్త వరకు సావ ాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందన్నారుసుప్రీంకోర్టు తీర్పునసనుసరించి యస్సి వర్గీకరణ ఉంటుందన్నారుకులగణన చారిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. తద్వారా వెనుకబడిన తరగతుల వారందరికీ మేలు జరుగుతుందన్నారుతక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయాకట్టను సేద్యంలోకి తెచ్చే విదంగా నీటిపారుదల శాఖా ప్రణాళికలు రూపొందించుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారుఅన్నింటికీ మించి 5000 కోట్లతో 119 నియోజకవర్గ కేంద్రాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చెయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని ఆయన కొనియాడారు.

# కామ్రేడ్ యానాల వీరారెడ్డి జీవితం యువతకు ఆదర్శం

### ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య...

నూతనకల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త.



.పిడిఎస్ యు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి మల్లేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామ్రేడ్ యానాల వీరారెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శమని,యువత ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో యానాల వీరారెడ్డి 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి తన ఉన్నతమైన చదువులను, ఉద్యమ అవసరాల కోసం వదిలేసుకొని సూర్యాపేట ప్రాంతం నుండి దేవరకొండ ప్రాంతానికి పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లి ఆ ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని అన్నారు.పాలేర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై, అధిక వడ్డీలపై, బ్లాక్ మార్కెట్లో ఎరువుల దందాపై పోరాడి విజయాలు సాధించాడని అన్నారు.అనేకమంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పోరాడి పేదలకు,మత్స్య కార్మికులకు,ఇళ్ల స్థలాలు ఇప్పించాడని అన్నారు. ఆ ప్రాంతం పెత్తందారులు,భూస్వాములు, సారా కాంట్రాక్టర్లు కామ్రేడ్ వీరారెడ్డి పై కక్ష సాధింపుతో హత్య చేయడానికి పూనుకున్నారని అయినా బెదరకుండా చెదరకుండా ఉద్యమాన్ని నడిపించారని అన్నారు.1990 దశకంలో హిందూ మతోన్మాదం బుసలు కొడుతున్న నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా నల్గొండలో జరిగిన బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను కదిలించడంలో నాయకత్వం వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని అన్నారు.అయినా ఇప్పటికి బ్రాహ్మణీయ మనువాద పెత్తందారులు నేటికీ దళితులు,ఆదివాసులు, మైనార్టీలు ఇతర ప్రజలపై అణచివేతకు గురి చేస్తున్నారని అన్నారు.నాడు వీరారెడ్డి ఏదైతే హిందూ మతోన్మాదం పై పోరాడాడో నేటికీ పోరాడాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని అన్నారు.అసమానతలు లేని వ్యవస్థ కోసం వీరారెడ్డి పోరాడారని ఆయన ఆశయాల సాధన కోసం నేటి యువత కంకణబద్ధులై ముందుకు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్.ఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మరికంటి ఉపేందర్, గడ్డం పాపయ్య, హమాలీ యూనియన్ నాయకులు వెంకన్న,శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

రాజపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో మార్గ శిర మాసం సోమవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు సంధిల రామచందర్ గౌడ్ కొడుకు కోడలు సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు, మనుమరాలు మనవడు సంజవి,భాగ్యారాం గౌడ్ కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు. గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కొత్త ఉత్సాహంతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలి

రఘునాధపాలెం డిసెంబర్ 31 ప్రభాత వార్త

రఘునాథ పాలెం మండల ప్రజలు కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ఇప్పల రమేష్ ను వరించిన సేవరత్న పురస్కారం

రాజాపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాజపేట మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తించి తెలంగాణ వికలాంగుల సాధన సమితి ఆధ్వర్యంలో ఇప్పల రమేష్ కు హైదరాబాద్ రవీంద్ర భారతిలో సేవారత్న పురస్కారంను అందచేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు మెరుగు శివ బండ జగన్ పొన్నం ప్రసాద్ గొల్ల నాగరాజు దీప్తి గీతాంజలి సుమిత్ర ఆనంద్ డాక్టర్ విజయ భాస్కర్ సుధారాణి. రత్నప్రభ వేణు లక్ష్మి కవిత విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు..

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రెసిడెంట్ మాలి కాంతరెడ్డి

వేములపల్లి,డిసెంబర్ 31 ప్రభాత వార్త మండల ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ అభిమానులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రెసిడెంట్ మాలి కాంతరెడ్డి.ఈ సందర్భంగా మండలం లోని కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు నూతన సంవత్సరంలో, నూతన ఆలోచనలతో నూతన అభివృద్ధి లో అడుగుపెట్టాలని, తిరిగి మండలంలో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలునకై, ప్రతి ఒక్కరు కృషి కృషి చేయాలని,మండల కాంగ్రెస్ నాయకులకు, పార్టీ అభిమానులందరికి ప్రజలందరికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## ఎస్సారెస్పీ నీటి విడుదల

తిరుమలగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త.



పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలలో కేంద్రం బయ్యన్న వాగు వద్ద నేడు ఉదయం 11 గంటలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శ్రీరామ్ సాగర్ జలాశయం నుండి సాగునీటిని విడుదల చేయ నున్నారు. తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ మంగళవారం నాడు విలేకరులకు చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు బూత్ ఇన్చార్జులు కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ విళీగీ। అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొనగలరు ఆయన తెలిపారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,అధికారులు.

నూతనకల్.. 31 డిసెంబర్ ప్రభాతవార్త.

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు మండల నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని,పాడిపంటలు కలగాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలను కలిగి ఉండేలా ఆ భగవంతుడు వరాన్ని ప్రసాదించాలని కోరారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎస్సై మహేంద్రనాథ్,మండల వైద్యాధికారి ఆశ్రిత, విద్యాధికారి రాములు నాయక్, పశు వైద్యాధికారి రవి,విద్యుత్ ఏఈ వినయ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితర నాయకులు,అధికారులు ఉన్నారు.

## యువత ఆదర్శంగా ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)



నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది, యువత ఆదర్శంగా ఉండాలని ఉత్సవాలు జరుపుకునే వారు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఇండ్లలో వేడుకలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో బస్టాండ్ లు, రద్దీ ప్రాంతాల లో, దేవాలయాల వద్ద దర్శనం దృష్ట్యా ముందస్తుగా భద్రత పరిశీలన చేసినారు

# బహుమతుల, ఆకర్షణీయ ప్రకటనలకు మోసపోవద్దు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

విద్యార్థులు సెల్ ఫోన్ లో వచ్చే వివిధ రకాల బహుమతుల ప్రకటనలను చూసి మోసపోవ ద్దని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. మంగళవారం పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల మోసాలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుకు సంబంధించిన అంశాలను మాత్రమే చూసి తెలుసు కోవాలని, ఇంటర్నెట్లో వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు వాళ్లకు తెలియజేసి నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. యుక్త వయసులో ఉన్న బాలికలు ప్రేమ ఇతర ఆకర్షణలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. జులాయి గా తిరిగే వారి వలలో పడి మోసపోవద్దని సూచించా రు. కొందరు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమా లలో ఆకర్షణీయంగా ఫోటోలు, కొటేషన్స్, ఇతర చిత్రాలను పెట్టి యువతులను మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ కి



పాల్పడుతున్నార న్నారు.అదేవిధంగా గంజాయి ఇతర మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళొద్దని, ఎవరైనా విద్యార్థులు లేదా యువకులు వినియోగి స్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని అలా సమాచారం ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. రహదారులపై ప్రయాణించే టప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నా రు .కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమ ణారావు, ఏఎస్ఐ రమేష్, డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి భక్తి శ్రద్ధలతో నిత్యార్చనలు

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్నశ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి పురాతన పుణ్యక్షేత్రం లో క్షేత్రపాలుకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృత అభిషేకం, నిత్యార్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. సింధూరం, వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరి ంచారు .బెల్లంపానకం,వడపప్పు, బూరెలు, అరటిపండ్లు ,వడమాల ప్రసాదాలు స్వామి వారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ధనుర్మాసోత్స వాల్లో భాగంగా పదహారవ రోజు వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి తదితర నిత్య పూజలు జరిపారు . గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి పదహారవ



పాశురం విన్నవించారు. ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , పాలకవర్గసభ్యులు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్కు మార్, మేరిగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఈవో లక్ష్మణరావు ,అర్చకులు ముడుంబై హరీష్కు మారాచార్యులు, కర్నాటి శ్రీనివాసరావు , పద్మావతి , జూలకంటి ఉపేందర్ రావ్, సురభి సైదులు, ముడుంబై లక్ష్మి, మంగమ్మ, నాగమణి, సక్కుబాయమ్మ,సంధ్య రాణి, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో ఉచిత వైద్య శిబిరం రక్తదానం చేసిన యువత

*గరిడేపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో బి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని అపోలో రిచ్ హాస్పిటల్ వారు మంగళవారం ఉచిత వైద్య శిబిరం , రక్తదానం నిర్వహించారు. దీనిలో భాగంగా వృద్ధులకు బిపి,షుగర్,ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున యువత ముందుకు వచ్చి పాల్గొని రక్తదానం చేయడం విశేషం. పలువురు స్థానిక బిఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బోద సైదిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందని బి ఎస్ ఆర్ యూత్



సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బి.ఎస్.ఆర్ యూత్ సభ్యులు గోదా శ్రీనివాస్ రెడ్డి,సురభి వీరబాబు,ముదిరెడ్డి ప్రదీప్ రెడ్డి,కొప్పిశెట్టి వాసు,నరేష్,ఎల్లయ్య,బద్రి,సుమంత్,విజయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

*రాజపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో మార్గ శిర మాసం సోమవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు సంధిల రామచందర్ గౌడ్ కొడుకు కోడలు సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు, మనుమరాలు మనవడు సంజవి,భాగ్యారాం గౌడ్ కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు. గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను

## ఇప్పల రమేష్ ను వరించిన సేవరత్న పురస్కారం

*రాజాపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాజపేట మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తించి తెలంగాణ వికలాంగుల సాధన సమితి ఆధ్వర్యంలో ఇప్పల రమేష్ కు హైదరాబాద్ రవీంద్ర భారతిలో సేవారత్న పురస్కారంను అందచేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు మెరుగు శివ బండ జగన్ పొన్నం ప్రసాద్ గొల్ల నాగరాజు దీప్తి గీతాంజలి సుమిత్ర ఆనంద్ డాక్టర్ విజయ భాస్కర్ సుధారాణి. రత్నప్రభ వేణు లక్ష్మి కవిత విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు..

## యాదగిరి గుట్ట వార్త

## రుముడి కట్టుకొని శబరి కి బయలుదేరిన స్వాములు

*తుర్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు మంగళవారం ములకలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, తిప్పారం నాగ తిప్పారం, తిప్పారం బ్రహ్మాచారి, కూరెళ్ళ సందీప్ చారి, శ్రీనివాస్, మణికంఠ, సుంకి శివ, బాలకృష్ణ, దొమ్మాట భాస్కర్, వెంకటేష్ రాసాల ఐలేష్,మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, డొంకన రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

*తుర్కపల్లి ,డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ అన్నారు .మంగళవారం తుర్కపల్లి మండ లం దత్తాయపల్లి గ్రామ ంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన అమలు తీరును, పాఠశాలలో పాఠ్య తరగతులు, బోధన విధానాన్ని, పాఠశాలలో టాయిలెట్స్ వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నరసింహ, కారోబార్ స్వామి గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*ఆలేరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దూడల యాదగిరి గౌడ్, సీస ప్రవీణ్ గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ,కౌన్సిలర్ బేతి రాములు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సిస రాజేష్, జింకల రామకృష్ణ, బీజని మదికుమార్, జూకంటి ఉప్పలయ్య ,ఎండి ఫయాజ్ ,ఎండి అస్సు ,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజ్, బన్నీ, నాయకుడు తదితరులు పాల్గొన్నారు



## శుభవార్త చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తం.

*మఠంపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన శుభవార్త దేవాలయంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి మంగళవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు చర్చి ఫాదర్ మార్టిన్ పసల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మంత్రికి ఆశీర్వచనాలు అందజేసి నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు క్రైస్తవ భక్తులను ఉద్దేశించి మాట్లాడి అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ ఆదూరిస్రవంతి కిషోర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ బచ్చలకూరి బాబు ఎరగని నాగన్న తన్నీరు మల్లికార్జున్ సక్రు నాయక్ ఎల్లారెడ్డి పిచ్చి రెడ్డి వల్లపు దాసు మహేష్ గోపయ్య పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అంకితభావంతో పనిచేసిన ఉద్యోగికి గుర్తింపు

*నేరేడుచర్ల, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

అంకితభావంతో పనిచేసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మంగళవారంనేరేడుచర్లమున్సిపాలిటీ సిబ్బంది ఇంజమూరి యల్లమ్మ పదవి విరమణ పొందిన సందర్భంగా స్థానిక రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో నిర్వహించిన సన్మాన మహోత్సవ సభలో మాట్లాడుతూ. ప్రభుత్వఉద్యోగులుబాధ్యతాయుతంగా మంచి సంకల్పంతో విధులు నిర్వహిస్తే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అనిఉద్యోగిగా చేరినప్పుడే పదవీ విరమణ తేదీ కూడా తెలుస్తుందన్నారు. మున్సిపాలిటీలో ఏ పని చెప్పిన చేసుకుంటూ పోవడంతో పాటు అందరినీ అప్యాయంగా పలకరించే యల్లమ్మ పదవీ విరమణ పొందడం కొంత బాధ కలుగుతున్నప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. అనంతరం యల్లమ్మను మున్సిపాలిటీ



పాలకవర్గం సిబ్బంది స్నేహితులు బంధువులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య. షేక్ బాష, వేమూరి నాగవేణి, బాణోత్ లలితాభరత్, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి. మేనేజర్ యాకూబ్ పాషా. మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్రావు, సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, భరత్, రిటైర్డ్ మున్సిపల్ సిబ్బంది వీరారెడ్డి. ఇంజమూరి వెంకన్న మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా అష్టదళ పాద పద్మా రాధన సేవ ఉత్సవం

*మేళ్లచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అష్టాదళ పాద పద్మారాధన సేవ, 16వ తిరుప్పావై పాశురపఠనం, పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, వేద పఠనములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చ నలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో విష్ణుసహస్ర నామ పారాయణములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీ భూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆల యంలో, ప్రియా నగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు శాస్రోక్త ంగా ఘనంగా జ రిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజు జ్జల కొండారెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయాల



అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు,తరుణ్దత్,సు దర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,కొంకపాక రాధాకృష్ణమూరి శర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు,చెట్లూరి వాసుదేవాచార్యులు,వేదాంతం వర ప్రసాదాచార్యులు,తిరునగరు వెంకటకే శవాచార్య లు,శ్రీనివాసాచార్యులు,లక్ష్మినర్సి ంహాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూ ర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామ దేవ శివాచార్య,బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యావతారంలో దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞానినిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అపహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావ తారం ధరించి వేదాలను ఉద్ధరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని, ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద సింహాసనంపై కూర్చోబెట్టారు. పర్ణశాలకు వచ్చే భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీరామ జననం హరికథ కాలక్షేపం నిర్వహించారు. స్వచ్ఛంద సేవకులచే ఏర్పాటు చేసిన కోలాటం, వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారికి తిరువీధి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు



రవికుమార్శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బుధవారం స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.




## నందమూరి సబితా రాణికి డాక్టరేట్

*నేరేడుచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన నందమురి సబితా రాణికిఃకి ‘సప్పంద్రా విడవిశ ్వవిద్యాల యం గ్రంథాలయ శాస్త్రంలో డాక్టో ంట్ ప్రకటించారు. మండ లంలోని పెంచికల్ దిన గ్రామానికి చెందిన నందమూరి బాబురావు కూతురు సబితా రాణి ‘రిసోర్స్ షేరింగ్ అండ్ నెటవర్కింగ్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్ ఆఫిలియేటెడ్ టూ జెయన్టియు“ అనే అంశంపై డా. అవినేని కిషోర్ పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ అంశంపై ఆమె అనేక జాతీయ. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. సబితారాణి కి లైబ్రేరియన్గా 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఆమె గ్రంథాలయాల ఆధునీకరణ. సమాచార సేవల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రసంశనీయం. డాక్టరేట్ పొందిన సబితా రాణికి యూనివర్సిటీలో పలువురు అధ్యాపకులు, స్నేహితులు. పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీ యువకులు గ్రామ ప్రజలు అభినందించారు

## వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో నేత్రదానం

*నేరేడుచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల మాజీ సర్పంచ్ వీరవెల్లి చిన్న అప్పయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యుల అంగీకారంతో నేరేడుచర్ల లోని గృహంలో వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి




లక్ష్మీనరసింహారావు ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్ కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్ జోన్ చైర్మన్ లుకొత్త లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు మాజీ అధ్యక్షుడు ఊటుకూరినటరాజ్ తదితరులు పాల్గొన్నారు. నేత్రదానం చేసి ఇతరులకు కంటి చూపు ఏర్పడడానికి సహకరించిన అప్పయ్య కుటుంబాన్ని పలువురు అభినందించారు

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 31 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాదవితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అ త యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు ఆట, పాటలతో ఉత్సాహంగా కేరి ంతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా ౖడైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ కొ త్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, మంచి అలవాట్లు అలవ ర్చుక ని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేశారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజశారు. ఈ సందర్భంగా ౖడైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడు తూ గత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, గత సంవత్సరంలో నేర్చుకోలేని మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని, మీ కలలన్ని నెరవేరాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సర కేక్ను కట్చేసి చిన్నారులకు పంచారు. హాపీ న్యూ ఇయర్, గుడ్ ౖబై ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.



# బిజెపి ఎంపీ లక్ష్మణ్‌ను కలిసిన ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం భూ నిర్వాసితులు

*చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగంలో రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియపై ఇచ్చిన ప్రకటన పూర్తిగా అశాస్త్రీయమని, వెంటనే టెండర్లను నిలుపేదల చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి రాజ్యసభ సభ్యులు డా॥కె.లక్ష్మణ్‌కు ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు మంగళవారం మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇవ్వడానికి ఏ రైతు సిద్ధంగా లేరని, భే సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ల ప్రక్రియను కొనసాగించాలని చేస్తున ్న ప్రచారం బూటకమని భూ నిర్వాసిత రైతులు వాపోయారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పైన కమిషన్ వేసి నిజ నిజాలను తేల్చాలని, తాత్కాలికంగా టెండర్లను నిలుపేదల చేయాలని కోరారు. ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ నిర్వాసితులు చింతల దామోదర్‌రెడ్డి, గుజ్జుల



సురేందర్‌రెడ్డి, దబ్బేటి రాములు, మారుపాక లింగం, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, జాల శ్రీశైలం, నరసింహా, జంగయ్య, అంజయ్య, జాల భారతమ్మ, బుచ ్చమ్మ, పార ్వతమ్మ, భార్గవి, జయమ్మ, లక్ష్మమ్మ, గుండెబోయిన వేణు, యాదమ్మ, పంకర్ల యాదయ్య, నాగవెల్లి దశరథ, కొప్పుల యాదిరెడ్డి, వల్లూరి బోగయ్య, మంద ప్రభాకర్, మంద జనార్ధన్‌రెడ్డి, గజ్వేల్, భువనగిరి భూ నిర్వాసితులు జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులున్నారు.

# రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

జాతీయ ఆహార భద్రతా పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులను పేద ప్రజలకు అందించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మంగళవారం ఐద్వా జిల్లా వర్క్‌షాపు అవ్వారు రామేశ్వరీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకు ఇబ్బడి దిబ్బడిగా పెరిగి సామాన్యులు తిండికి దూరమయ్యే ప్రమాదం నెలకొందని, రేషన్ షాపుల ద్వారా సబ్సీడిపై నిత్యవసర సరుకులను అందించడం మూలంగా ధరలు అదుపులోకి వస్తాయన్నారు. ధరలు పెరుగడం మూలంగా సుమారు 45 ఏళ్ల వయస్సులోకి వచ్చిన ప్రతి మహిళ నేడు రక్త హీనతతో బాదపడుతుందన్నారు. నాణ్యమైన ఆహారం అందించేందుకు రేషన్ షాపుల ద్వారా పౌష్టిక ఆహారం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అంటూ నేడు ఒక్క ఉచిత బస్సు తప్పా ఏ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. పేద ప్రజల సంక్షేమానికై



ఐద్వా నిరంతర ఉద్యమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, సహాయ కార్యదర్శి మల్లేపల్లి లలిత, జిల్లా కమటీ సభ్యురాలు అండాలు, భువనగిరి టౌన్ కార్యదర్శి శారద, సోని, విజయలక్ష్మీ, సువర్ణ, లక్ష్మమ్మ, లలిత తదితరులున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో ధర్మభిక్షంది విరోచిత పోరాటం

*చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుద పోరాటాంలో అనేక విరోచిత పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీదేనని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడటంలో స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షం విరోచిత పోరాటాలు నిదర్శనమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సిపిఐ వందో ఆవిర్భావ దినోత్స వాలను పురస్కరించుకని నల్లగొండలో నిర్వహించిన సభకు వెళ్తున్న సందర్భంగా ఆయన చౌటుప్పల్‌లో ధరమ్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని ప్రస్తుతించారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కెవిఎల్, గీతా పనివారుల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి



బొమ్మగాని నాగభూషణం, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉతడ రామలింగం, కొండూరు వెంకన్న, రొండి నరసింహా, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, నీళ్ల భిక్షపతి, బోయ మంకులు, ఎస్ఎ.రహమాన్, కాకి పాండు, గంగనబోయిన నర్సి ంహా, మహేశ్వరం యాదయ్య,అశోక్, ఉడత రాజు, రేగోటి భిక్షపతి తదితరులున్నారు.

# సహస్ర ఫౌండేషన్ సేవలు మరువలేనివి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*చౌటుప్పల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

రాష్ట్రంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా॥చినుకని శివప్రసాద్ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన డా॥శివ ప్రసాద్ సేవే లక్ష్యంగా సహస్ర ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి నాటి నుంచి నేటి వరకు వివిధ ప్రాంతాల్లో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలను తెలుసుకుని అభినందిస్తూ డా॥శివప్రసాద్‌ను షాలువాతో ఘనంగా సత్కరించారు. ఇక ముందు మరిన్ని సేవలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సభ్యులు తదితరులున్నారు.



# ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

గ్రామీణ క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడం కోసం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు అన్నారు. సంక్రాంతి పర్వదాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీ నుంచి ప్రీమియర్ క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నర్సి ంహా, ఉప్పల లింగస్వామిల సహాయ సహకారాలతో ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి క్రీడాకారుడు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్స్ ఆర్గనైజర్లు కొండ శ్రీకాంత్‌గౌడ్, కొప్పు రామకృష్ణ, మిరియాల శ్రీహరి, కొండ నవీన్‌గౌడ్ తదితరులున్నారు.






# స్టాఫ్ బాల్ లో రాణిస్తున్న కెప్టెన్ గొప్ప సంతోష్ రెడ్డి

*తుర్కపల్లి ,డిసెంబర్ 31 ప్రభాతవార్త*




యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన గొప్ప సంతోష్ రెడ్డి స్టాఫ్ బాల్ లో కెప్టెన్ గా ఉత్తమ ప్రతిభ కనపర్చి జయశంకర్ భూపాలపల్లి లో జరిగిన మ్యాచ్లో ఘనవిజయం సాధించారు. సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ స్టాఫ్ బాల్ క్రీడాకారులు 28,29 ,30 ,31 తేదీల్లో మెదక్లో జరిగిన సీఎం కప్ 2024లో జయశంకర్ భూపాలపల్లి తో జరిగిన మ్యాచ్లో ఘన విజయం సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి విజయాలు సాధించి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఎద్దు తరుణ్ ,దండ్ల అజయ్, నర్రెంగల తరుణ్, మహేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు

# వాసవి వనిత నూతన కార్యవర్గం ఎంపిక

*గరిడేపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలం వాసవి, వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని



మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా గెల్లిసతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎలీంద్ర సురేష్ కుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలుగా గెల్లి పుష్పలత ప్రధాన కార్యదర్శిగా ఇల్లీంద్ర కల్పన కోశాధికారిగా పోలిశెట్టి ధనలక్ష్మి ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం ఎంపిక అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ మండల వాసవి, వనిత క్లబ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలకు చేయూతనందించే విధంగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. వాసవి, వనిత క్లబ్ సేవ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆర్యవైశ్య సోదరులు, వాసవి క్లబ్ సభ్యులు తమ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*:మాడుగులపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ అభిమానులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాడుగులపల్లి (బి ఆర్ఎస్ ) పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. నూతన సంవత్స రంలో, నూతన ఆలోచనలతో నూతన అభివృద్ధి లో కొనసాగాలని, తిరిగి మండలంలో, నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కై కృషి చేస్తానని,మండల ప్రజలందరికి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు.

## వయో పరిమితి దాటిన నిరుద్యోగులు

### దుర్భర సంసార జీవితాలు నిరుద్యోగ భృతి కోసం నిరీక్షణ

( పరకాల ప్రభాతవార్త )

నిరుద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయి. పూట గడవని దుస్థితిలో సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రచారంలో నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పడం జరిగిందని నిరుద్యోగులు వాపోతున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. కనీసం ఆసరాల పింఛన్ ఇస్తారనే భరోసా కూడా కనిపించడం లేదని నిరుద్యోగులు, అర్హులైన వయో పరిమితి దాటిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నిరుద్యోగ భృతి అనే హామీతో నిరీక్షించారు. 1980లోనే డిగ్రీలు అందుకున్నవారు అప్పట్లో ఉద్యోగాలు ప్రకటించక పోవడంతో పరాజితులుగా మిగిలిపోయారు. వయోపరిమితి దాటింది. ఆ సమయంలో ఎలాంటి ఉద్యోగులకు నోటిఫికేషన్ లు వెలువడక పోవడంతో నిరీక్షణలో వయోపరిమితి కూడా దాటిపోయి అనర్హులుగా మారిపోయారు. ప్రస్తుతం కూలి పనులు కూడా చేసుకునే శక్తి లేక బిక్షాటనే శరణ్యమనే రీతిలో చితికి పోతున్నారు. ఎందరు చస్తే... భృతి ఇస్తారు?! ఇప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వం కొత్త కొత్త పథకాలతో మభ్యపెడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పబ్బం గడుపుకున్నది. ప్రస్తుతం నిరుద్యోగులు తల్లిదండ్రులకు భారమవుతున్నారు. ఆ ఉద్దేశ్యంతో యువకులు, నిరుద్యోగులు కుటుంబాలను పోషించలేకపోతున్నారు. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని వారి కుటుంబీకులు చీదరించుకుంటున్నారు. ఇంకా ఎంతమంది చస్తే నిరుద్యోగ భృతి ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ బంధు ప్రకటించాలి పరిశ్రమలను ఆహ్వానిస్తూ ఎకరాల కొద్ది భూమిని ధారాదత్తం చేస్తూ, నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసం అంటూ నమ్మించాలని చూస్తున్నారు. దీనిని నిరుద్యోగులు ఆగ్రహిస్తున్నారు. వాటిలో తమ అనుయాయులకే అవకాశాలు కల్పిస్తారని అంటున్నారు. గత ప్రభుత్వం దళిత బంధు పథకంలా నిరుద్యోగ బంధు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరుద్యోగుల్లో కులం, మతం అనే బేధాలు ఉండకుండా భినిరుద్యోగిభి అన్నదే ప్రధానాంశంగా పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రభుత్వ గ్యారెంటీల కోసం నిరీక్ష!

### పింఛన్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు సర్వేలతో... అందేనా?!

( పరకాల ప్రభాతవార్త )

ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలలో కొన్ని అమలు అవుతున్నాయి. మిగతా వాటి కోసం ఆ గ్యారెంటీల కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఆ ఆరు గ్యారెంటీలలో రూ.500లకే వంట గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు (ఆధార్ కార్డుతో) ఉచిత ప్రయాణం రూ.200 యూనిట్ల కరెంట్ అమలు జరుగుతోంది. అయితే చాలామంది ప్రజలు ఆ గ్యారెంటీలలో భాగమైన కొత్త పింఛన్ లు, ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని వారికి నూతనంగా ఇస్తామన్నారు. అలాగే తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబ మహిళలకు రూ.2500లు ఇస్తారనే హామీలతో ప్రజలు ప్రస్తుత పాలకులు పట్టం కట్టారు. ఏడాది దాటినా అవి సమగ్ర సర్వేల పేరుతో ఎంపిక జరుగడం లేదు. ప్రస్తుతం ఇంటింటి సమగ్ర సర్వే కొనసాగుతోంది. తొలుత నిరుపేద వర్గాలకు, ఇంటి నిర్మాణానికి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తదుపరి నివేశన స్థలంలు లేని వారికి స్థలంలో గృహ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ సరుకులు పొందకుండా అర్హులైన నిరుపేదలు నూతన కార్డుల కోసం తట్లాడుతున్నారు. అంతేగాకుండా కొత్త పింఛన్ ల కోసం వేచిచూస్తున్నారు. లబ్దిదారులకు పని చేసి పెడ్తామని, వచ్చేలా చేస్తామని కొంతమంది దళారులు ఎప్పటి నుంచో వారి వెంట పడుతున్నారని సమాచారం. ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో అమలవుతున్న వాటితో పాటు మిగతా గ్యారెంటీలు కూడా త్వరితగతిన అమలు చేయాలని నిరుపేద ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పలువురు రాజకీయ విజ్ఞులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరకాల ప్రాంతంలో అర్హులైన వారు ఎందరో ఉన్నారు. తమకు గత పాలకుల నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల డిసెంబర్ 31 (ప్రభాత వార్త )



పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొంది దించబడిన 2025 నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ, మండలం, నియోజకవర్గం, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్టుతెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం శివ, బొచ్చు భాస్కర్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, కందుకూరి విద్యాసాగర్, మంద సురేష్, దుప్పటి బాబురావు, ఒంటెరు వరుణ్, బొచ్చు సంపత్, మద్దెల భద్రయ్య, ఒంటెరు సాగర్, మడికొండ ప్రవీణ్, మడికొండ నవీన్, మంద ఆనంద్, మరుపట్ల మహేష్, ఒంటెరు మొగిలి, రవి, బ్యాంకు సుధాకర్, బొచ్చు విష్ణు, బొచ్చు కిషన్, మడికొండ రాజు, బొచ్చు నాగరాజు, చేరిపెల్లి సతీష్, ఒంటెరు కిషోర్, నాగేల్లి ముత్తయ్య, సంగి పున్నం, ఒంటెరు సమ్మయ్య, మహిళలు నాగేల్లి సరోజన, మడికొండ ఓదెమ్మ, ఒంటెరు రజిత, ఒంటెరు మరియమ్మ, చుక్క భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల డిసెంబర్ 31( ప్రభాత వార్త )

జనవరి 5న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలోరేవూరి ప్రకాశ్ రెడ్డిపాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జనవరి 5 సాయంత్రం 4 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను వియవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు. మొగిలిచర్ల, గొర్రెకుంట, విశ్వనాథపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని, నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

పరకాల, డిసెంబర్ 31, (ప్రభాత వార్త )



పరకాల పట్టణ కూరగాయల మార్కెట్ మాజీ గౌరవ అధ్యక్షుడు వనం రాజేందర్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం పరకాల అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చెట్ల రజనీకాంత్, వీర్ల విజయ్, కక్కు రాజు, కుక్కల శ్రీధర్ ,ఆకుల కుమారస్వామి, దేశపతి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి భక్తి శ్రద్ధలతో నిత్యార్చనలు

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త:

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్నశ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి పురాతన పుణ్యక్షేత్రం లో క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృత అభిషేకం, నిత్యార్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు.

## వరంగల్ పార్లమెంటు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఎంపీ కడియం కావ్య

.. ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖశాం తులు నింపాలన్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశ యాలు, లక్ష్యాలతో ముం దుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించు కుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూ తన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మరోసారి రాష్ట్ర, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబుకు ఘననివాళ్ళు

శాయంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



శాయంపేట మండలం నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాగా దివంగత తిలక్ బాబు పార్థివ దేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ధీంబాయ్, టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టియుడబ్ల్యు జె (ఐజేయు)జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్ టియుడబ్ల్యుజే(143) రాష్ట్ర నాయకుడు బి.ఆర్ లెనిన్, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ సోమ నర్సయ్య, ఐజేయు నాయకుడు మధు, గుంటి విద్యాసాగర్, తాసిల్దార్ సత్యనారాయణ, సీఐ రంజిత్ రావ్, ఎస్ఐలు పరమేశ్వర్ ,ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ తదితరులు పూలు సమర్పించి నివాళులు అర్పించారు. బాల్నే తిలక్ బాబు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మిర్యాలగూడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త*





ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యహరించడంతో పాటు వైద్యులు, వైద్యారోగ్య సిబ్బంది సమయపాలన పాటించిరోగులకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలందించాలని, వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిఅన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అలగడప ప్రాథమిక అరోగ్య కేంద్రంతో పాటు ప్రకాష్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ ప్రాంతీయ అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె అలగడప ప్రాథమిక అరోగ్య కేంద్రానికి వైద్య సేవ నిమిత్తంవస్తున్న బయటి రోగులు, అందిస్తున్న మందులు, అందుతున్న వైద్య సౌకర్యాలు, ప్రాథమిక అరోగ్య కేంద్రంలో గత అరు నెలల్లో జరిగినప్రసవాలు, ఇన్‌పేషెంట్లు మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవాల రిజిస్టర్‌ని పరిశీలించిప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం, ప్రజలు అనేక మంది వీధి కుక్కల బారిన పడడం, వాటిపై అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యులు మోయిజ్, జిల్లా ఉపవైద్యారోగ్యశాఖ అధికారి గీతావాణిలపై అగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలోని భాగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాతా శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదే విధంగా ప్రజలు ప్రైవేట్‌అసుపత్రులకు వెళ్లడం భాదాకరమన్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రకాష్‌నగర్ ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన అమె ప్రధాన రహదారిలోఅక్కడ శివారు ప్రాంత ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక అరోగ్య కేంద్రం ఇరుకు గదుల్లో నిర్వహించడం పట్ల అగ్రవర్తన చేశారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ నిర్మాణం చేపట్టలేదని దానిపై సంబంధిత ఏఈ గుత్తేదారుని ప్రశ్నించారు. ఈ ప్రాథమిక అరోగ్య కేంద్రంలోప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు, ఔట్ పేషెంట్లు సర్జరీలు ఇన్ పేషెంట్లు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాంతీయ అసుపత్రి సందర్శనలోఅక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డులను తనిఖీ చేసి ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు వైద్య సేవలు తదితర అంశాలను అసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్ సమరథ్‌నుఅడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ప్రాంతీయ అసుపత్రిలో అధునాతనమైన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ అసుపత్రికిఅధునాతనమైన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేసిందని, అసుపత్రి నిర్వహణలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత ఉండాలని వైద్యులు వైద్యారోగ్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారా యణ ్అమిత్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ గీతావాణి, అసుపత్రి వైద్యులు,మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మలున్నారు.

# పదవతరగతి లో నూరు శాతం ఉత్తీర్ణత సాదించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



సూర్యాపేట రూరల్ పరిధిలో గల బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిలబస్ నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసుకోవలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న 6 వ తరగతి విద్యార్థులని పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు చెప్పిన సమాధానాలకి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులకి ఫిజిక్స్ సబ్జెక్ట్ పై పలు ప్రాబ్లమ్స్ వేయగా అందరు ఆ ప్రాబ్లమ్స్ కి సరైన సమాధానం చెప్పగా కలెక్టర్ విద్యార్థులని మెచ్చుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్స్ పరిశీలించగా రైటింగ్ బాగుందని అలాగే ఇంగ్లీష్ లో విద్యార్థులు చక్కగా మాట్లాడటంతో కలెక్టర్ మెచ్చుకున్నారు. విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కి మరల వస్తా అని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, ఎం ఈ ఓ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సోమశేఖర్, సైదులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 31 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం తండ శంకరయ్య-వెంకటమ్మ, తండ క్రాంతి కుమార్, దొనకొండ ఆగయ్య జ్ఞాపకార్థం అండాలు, కుమారులు శివకుమార్-లత, శ్రీకాంత్-భార్గవి, కుమార్తె కావేరి-కరుణలు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, కుంటల శశికాంత్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, గుండెబోయిన అంజయ్య, పాశం కృష్ణ, కొలను స్వామిదాసు, గంట నాగరాజు, పాశం సాయికిరణ్, కొలికిపోగు కిరణ్, తూర్పాటి వెంకటేశం, ప్రసాదం అనిల్, చెరుకుపల్లి వేణుమాధవ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, సుక్క రాంచరణ్, తూర్పాటి గోపీచందర్ తదితరులున్నారు.



# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా ప్రభుత్వం లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంపు....తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలకి 20 లక్షలు....నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పరిధిలో మిట్స్ కాలేజీ సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచ లేక పోయారని కానీ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం రాగానే 40 శాతం మెస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచామని, దీనివల్ల 600 కోట్లు ప్రభుత్వం పై భారం పడిన 4 లక్షల మంది పేద విద్యార్థులకి లబ్ది చేకూరుతుంద ని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో అన్ని వసతులు కల్పిస్తు తొందర్లో విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు . మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసుకుంటూ పలువురు విద్యార్థులతో, తల్లిదండ్రులతో ముఖాముఖీ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాధవరాయిని గూడెం కి చెందిన 10 వ తరగతి విద్యార్థి భరత్ చంద్ర తండ్రి వీరస్వామి ని పాఠశాలలో చదువు ఎలా చెప్తున్నారని , భోజనం ఎలా పెడుతున్నారని, కుటుంబ సంక్షేమ విషయాలు అడిగి తెలుసుకున్నారు. కోదాడకి చెందిన 10 వ తరగతి విద్యార్థి దిలీప్ ని బాగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా లేదా అని, యూనిఫారం లు ఇచ్చారా అని అలాగే ఏమేమి ఆటలు ఆడుతావని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే, మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు మంత్రికి, ధన్యవాదములు తెలిపారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల పిల్లలే తన పిల్లలు అని మీకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పటానికే ఇక్కడికి వచ్చానని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరిపై ప్రత్యేక శ్రద్ద పెట్టి భోదించాలని అలాగే విద్యార్థులు ఈ అవకాశం ను ఉపయోగించుకొని మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోని తల్లి దండ్రుల కోరికలను నెరవేర్చాలని అన్నారు. ఈ పాఠశాల బెంచీలు, కుర్చీలు, బెడ్స్ కొరకు 10 లక్షలు మంజూరు మంజూరు అలాగే విద్యార్థులు నీట్, ఐ ఐ టి పరీక్షలకి సిద్ధం కావటానికి పుస్తకాల కొరకు 5 లక్షలు కోదాడ హుజూర్ నగర్ రోడ్డు నుండి పాఠశాల వరకు రోడ్డు నిర్మాణం కోసం 5 లక్షలు, విద్యార్థులు ఆడుకొనుటకు ఆట వస్తువుల్లీ మంజూరు చేస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

